RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 60 పేజీలు: 08 శుక్రవారం 15 ఆగస్టు 2025



# జగన్ ఇలాకాలో టీడీపీ పాగా

ప్రజా గొంతుక డెస్క్ నాలుగు దశాబ్దాలకు పైగా వైఎస్ కుటుంబానికి కంచుకోటగా నిలిచిన పులివెందులలో టీడీపీ సత్తా చాటింది. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో వైసీపీ ఘోర పరాజయాన్ని మూటకట్టుకుంది. ఈ ఎన్నికలను టీడీపీ వార్ వన్‌సైడ్ చేశాయి. జగన్ అడ్డాలో టీడీపీ అందరి అంచనాలకు మించిన ఆధిక్యతతో ఘన విజయాన్ని సాధించింది. టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి (బీటెక్ రవి భార్య) 6,050 ఓట్ల భారీ మెజార్టీతో జయకేతనం ఎగురవేశారు. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. పులివెందుల ఉప ఎన్నికలో మొత్తం 8,103 ఓట్లు పోలయ్యాయి. మారెడ్డి లతారెడ్డికి 6,735 ఓట్లు పడ్డాయి. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డికి కేవలం 685 ఓట్లు మాత్రమే పడ్డాయి. లతారెడ్డికి, హేమంత్ రెడ్డికి హోరాహోరీ పోరు ఉంటుందని అందరూ భావించారు. కానీ, వైసీపీ అభ్యర్థి కనీసం వెయ్యి ఓట్లు కూడా సాధించలేకపోయారు.

# యోగిపై ప్రశంసలు.

## ఎమ్మెల్యే పై వేటు

ప్రజా గొంతుక డెస్క్ తన భర్త హత్య కేసులో న్యాయం చేశారంటూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను ప్రశంసించిన ఓ మహిళా ఎమ్మెల్యేపై అఖిలేశ్ యాదవ్ బహిష్కరణ వేటు వేశారు.అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047'పై జరిగిన చర్చలో పాల్గొన్న పూజా పాల్.. యోగి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. నా భర్తను ఎవరు హత్య చేశారో అందరికీ తెలుసు. అతీక్ అహ్మద్ వంటి నేరగాళ్లపై అందరూ మౌనంగా ఉన్నప్పుడు అతడికి వ్యతిరేకంగా నా గళాన్ని వినిపించా.





# 30 ఏళ్ల చరిత్రను తిరగరాశాం

ప్రజా గొంతుక డెస్క్ గెలుపుపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయి. అందుకే ఏకంగా 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగలిగారు అని ఆయన అన్నారు. ఇంకా 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. బ్యాలెట్ బాక్స్‌లో ఓటర్లు స్లిప్పులు వేసిన విధానం, ప్రజల ఉద్దీపన చూసి మేం ఆశ్చర్యపోయాం అని చంద్రబాబు తెలిపారు. అలాగే, చంద్రబాబు పార్టీ నేతలకు పిలుపునిస్తూ ఈ గెలుపు ప్రజల నమ్మకానికి సూచిక. ప్రతీ నాయకుడు బయటికి వచ్చి మాట్లాడాలి. ప్రజల్లో చైతన్యం కలిగించేలా ఈ విజయం నేపథ్యంలో స్పందించాలి అని సూచించారు. పులివెందులలో ప్రజలు గత 30 ఏళ్లలో ఎప్పుడూ లేని విధంగా స్వేచ్ఛగా ఓటేశారు. ఇది మనందరికీ గర్వకారణం అని అన్నారు.



# మావోయిస్టుల డంప్ స్వాధీనం

ప్రజా గొంతుక డెస్క్ ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో మావోయిస్టుల భారీ డంప్‌ను గురువారం భద్రత బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. తర్రెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోమటిపల్లి అటవీ ప్రాంతంలో గుట్టలపై మావోయిస్టులు దాచి ఉంచిన ఆయుధాలు, బి.జి. ఎల్ ( బ్యారెల్ గ్రెనడ్ లాంచర్) లు, బీజీయల్ రౌండ్స్, పేలుడు పదార్థాలు ఉన్నాయి. ఆ ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# ఏపీ మహిళలకు పండగే పండగ

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు మరో పెద్ద బహుమతి రాబోతోంది. ఆగస్టు 15, శుక్రవారం సాయంత్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీ శక్తి పథకం అమల్లోకి రానుంది.పథకం ద్వారా ఏపీలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు కొన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు.శుక్రవారం సాయంత్రం 4 గంటలకు విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ (ఆర్టీసీ టెర్మినల్) వద్ద సీఎం నారా చంద్రబాబు నాయుడు పథకాన్ని ప్రారంభిస్తారు. అనంతరం మహిళలతో కలిసి బస్సులో ప్రయాణం చేసి.. సిటీ బస్టాండ్ నుంచి ఉండవల్లి, తాడేపల్లి మీదుగా తిరిగి బస్టాండ్‌కు చేరుకుంటారు. కార్యక్రమం పూర్తయిన వెంటనే, అంటే సాయంత్రం 5 గంటల నుంచి, రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణం మొదలవుతుంది.



# జిల్లాకు రూ.కోటి ప్రకటించిన ప్రభుత్వం..!



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి జిల్లాకు రూ.కోటి చొప్పున సహాయక చర్యలకు ఫండింగ్ విడుదల చేసింది. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి గురువారం జరిగిన వీడియా సమావేశంలో ప్రకటించారు.

# శాసనమండలిలో కోదండరాం ఉండాలి..



ప్రజా గొంతుక డెస్క్ టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే కట్టుబడి ఉంటుందని, పొత్తులో భాగంగా కోదండరాంకు ఎమ్మెల్సీ ఇచ్చామన్నారు. ఆయన శాసనమండలిలో ఉండటం అవసరమని చెప్పారు. కేసీఆర్ కంటే ప్రొఫెసర్ కోదండరాం ఎక్కువ ఉద్యమం చేశారని హాట్ కామెంట్స్ చేశారు


# చేప పిల్లలు పంపిణీ చేస్తాం

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో చేప పిల్లల ఉత్పత్తి గణనీయంగా పెంచటమే లక్ష్యంగా ఈ ఏడాది 6 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి చేసే దిశగా మత్స్య శాఖ ప్రయత్నిస్తుందని రాష్ట్ర పశు సంవర్ధక,మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. గురువారం సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి మంత్రి వర్గంలో ప్రభుత్వం చేపల పెంపకానికి, మత్స్యకారుల జీవనోపాధి కల్పించే విధంగా మత్స్యశాఖ అభివృద్ధికి చర్యలు తీసుకుందన్నారు. 33 జిల్లాల్లోని 26,326 చెరువుల్లో రూ. 93.62 కోట్లతో 84.62 కోట్ల చేప పిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలను ఎంపిక చేసిన 300 చెరువుల్లో రూ. 28.60 కోట్ల వ్యయంతో వంద శాతం గ్రాంటుతో ప్రతిపాదనలు చేసినట్లు చెప్పారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 15 ఆగస్టు 2025

## జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్ ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:14 జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అద్దంకి నార్కట్పల్లి హైవే మాడుగుల పల్లి వద్ద గల రోడ్డు పైన ప్రవహించే నీటి ప్రవాహాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ శాఖ సూచనల మేరకు రానున్న రెండు రోజులు భారీ వర్షాలు పడతాయన్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్లరాదని సూచించారు.ముఖ్యంగా రానున్న రెండు రోజులు వర్షాలు కురవనున్న నేపథ్యంలో మూసి పరివాహక మరియు కృష్ణా పరివాహక ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.బారి వర్షాల కారణంగా ఎగువ నుంచి అధిక ప్రవాహం కారణంగా వాగులు, వంకలు ఉదృతంగా ప్రహిస్తున్నాయని అలాంటి సమయంలో ఎవరూ కూడా దాటే ప్రయత్నం చేయకూడదని అన్నారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా నీటి ప్రవాహం ఎక్కువగా ప్రవహించే వాగులు,వంకలు,కాలువల వద్ద హెచ్చరిక బోర్డులు,పోలీస్ పికెట్లు ఏర్పటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్లకింద ఉండవద్దని సూచించారు. వాగులు వంకలు వద్ద అధిక నీటి ప్రవాహం ఉంటున్ననందు వాటిని దాటే ప్రయత్నం చేయరాదని అన్నారు. వ్యవసాయ పనులు దృష్ట్యా రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయవద్దని, రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల పక్కన వున్న విద్యుత్ స్తంబాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలి.వాహన దారులు అతివేగంగా వెళ్లి ప్రమాదాలకు గురి కూడదని తెలిపారు.జిల్లా ప్రజలకు 24/7 ఎల్లప్పుడు పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



## ముదిరాజ్ సంఘానికి బోరు

# బావి వేయించిన డాక్టర్ రామ్

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు14//హత్నూర మండలం కాసాల గ్రామ ముదిరాజ్ సంఘానికి డాక్టర్ రామ్ వాళ్ళ నాన్న కీర్తి శేషులు ఆందోలు శంకరయ్య జ్ఞాపకార్థం సొంత డబ్బులతో బోరు బావి వేయించినట్లు సంఘ సభ్యులు తెలిపారు.బోరు బావి వేయించినందుకు డాక్టర్ రామ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ రామ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని,వారి కుటుంబం ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు ఆందోలు రామ కిష్టయ్య, ఆందోలు ఆశయ్య, ఆందోలు నర్సింలు, ఆందోలు ఆంజనేయులు, ఆందోలు నారాయణ,చేరుముందటి ఆశయ్య,వై.భిక్షపతి,అందో లు సాయిలు, జక్కపల్లి యాదగిరి, గడ్డమీది నారాయణ, ఆందోలు కళ్యాణ్, బడం పేట ప్రభు, బడం పేట వీరేష్,బి, శంకర్, కోటంల వెంకటేష్, ఆందోలు నాగేష్,తదితరులు పాల్గొన్నారు

## జనహృదయనేతకు

# జన్మదిన శుభాకాంక్షలు



ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 14)మెదక్ జిల్లా నాన్ పొలిటికల్ జేఏసీ ప్రెసిడెంట్ ఎండి జఫీరుద్దీన్ కు జన్మదిన శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూమెదక్ జిల్లా నాన్ పొలిటికల్ జేఏసీ వైస్ ప్రెసిడెంట్ రాకేష్ గురుస్వామి మెదక్ టౌన్ ప్రెసిడెంట్ ముజీబ్,సద్దాం హుస్సేన్.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ..మాజీ ఎం పి పి వావిలాల నర్సింలు



ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు14//హత్నూర మండలం దేవులపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు వీరేష్ గౌడ్ కూతురు వివాహం పటా న్ చేరు సమీపంలోని జీ ఎం ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన హత్నూర మండల మాజీ ఎం పి పి వావిలాల నర్సింలు,జిల్లా నాయకులు శివ శంకర్ రావు .వీరి వెంట బి ఆర్ ఎస్ నాయకులు అంబటి అర్జున్,పండుగ రవి,శేఖర్ గౌడ్, జగదీష్, సాజిద్,శంకర్,కిషోర్, అజ్మత్ అలి తదితరులు ఉన్నారు.

## ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం పాపన్నపేట మండల అధ్యక్షులుగాలూనావాత్ ధారసింగ్ నియామకం.



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 14)ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం (రిజి. నం. 370/2012) జాతీయ అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ గౌడ్, మెదక్ జిల్లా పాపన్నపేట మండల అధ్యక్షులు గా లూనావాత్ ధారసింగ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు గౌడ్ మాట్లాడుతూ, కొత్త బాధ్యతల్లో లూనావాత్ ధారసింగ్ ఫార్మసిస్టుల సంక్షేమం, ఉద్యోగ ఉపాధి అవకాశాల విస్తరణ, ఫార్మసీ చట్టాల అమలు, రిజిస్టర్ ఫార్మసిస్టుల హక్కుల పరిరక్షణ, ప్రజల ఆరోగ్య రక్షణ వంటి అంశాలపై ప్రాధాన్యతతో పని చేయాలని సూచించారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల కమిటీలు ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శి కుర్మా శంకర్ మాట్లాడుతూ, కొత్తగా బాధ్యతలు స్వీకరించినసబితా, లూనావాత్ ధారసింగ్ కు అభినందనలు పాపన్నపేట మండల అధ్యక్షులు లూనావాత్ ధారసింగ్ ను రిజిస్టర్ ఫార్మసిస్టుల సంక్షేమం, ఉద్యోగ ఉపాధి అవకాశాల విస్తరణ కోసం కృషి చేసే ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరి మెరుగు రాధాకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమ రాజశేఖర్, గట్టు అజిత్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మహమ్మద్ జాకీర్ పాషా, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తన్నీరు వేణు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మెర ప్రవీణ్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దళపతిరాజు తెలియజేశారు. లూనావాత్ ధారసింగ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గానికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.



# భద్రాచలం ఆలయానికి ఐ.ఎస్.ఓ గుర్తింపు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంభద్రాచలం దేవస్థానానికి ఐ.ఎస్.ఓ గుర్తింపు లభించింది.దీనిని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతులు మీదుగా దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎల్.రమాదేవి గుర్తింపు సర్టిఫికెట్ అందుకున్నారు.ఈ సర్టిఫికెట్‌ను ఐ.ఎస్.ఓ డైరెక్టర్ శివయ్య అందించారు. కాగా,ఐ.ఎస్.ఓ అనేది ఉత్పత్తి నాణ్యత, భద్రత,సామర్థ్యాన్ని ధృవీకరించే ఒక గుర్తింపు సంస్థ.ఐ.ఎస్.ఓ గుర్తింపు సర్టిఫికెట్ రావడం గర్వకారణం.

## ప్రతినిత్యం కురుస్తున్న వర్షాలకు ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి.



ప్రజా గొంతుక ప్రతినిధి:-మక్తల్:-14/08/2025నారాయణపేట జిల్లా మక్తల్ మరియూ మగనూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ప్రనిత్యం కురుస్తున్న వర్షాలకు కర్ణాటక నుంచీ అధిక నిరు సంఘం బండ రిజర్వాయర్కు చేరుకోవడం వల సంగం బండ రిజర్వాయర్ 5గేట్లు తెరువడం జరిగింది.మగానూర్ పెద్ద వాగు కింద వచ్చే గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి చేపలవేటకు వెళ్లకుండా అవసరము అయితేనే బయటకి వెళ్లాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలి సంగం బండ డ్యామ్ సంబంధించిన ఇరిగేషన్ అధికారులు తెలిపార కావున సంఘం బండ రిజర్వాయర్ కింద ఉన్న గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

## టైమ్ స్కూల్‌లో ఘనంగా

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు....




(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:14నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం స్థానిక హాలియా టైమ్ పాఠశాలలో నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్స్ మందా నరేందర్ రెడ్డి, కత్తి కోటి రెడ్డి ప్రిన్సిపాల్ శ్రీమతి వర్ష ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హాజరయ్యారు.విద్యార్థులు శ్రీకృష్ణుడి జీవిత చరిత్ర, గోపికా లీలలు, మకరంద నాటకాలు, భక్తి గీతాలతో కార్యక్రమాన్ని అలరించారు. పాఠశాల ఆవరణలో చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి, మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి బోధనలు ధర్మం, న్యాయం, ప్రేమ, స్నేహం వంటి విలువలను మన జీవితంలో ఆచరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారని చెప్పారు.ప్రిన్సిపాల్ వర్ష ఈ వేడుకల ద్వారా పిల్లల్లో సాంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు.చివరగా అందరికీ పంచామృతం, ప్రసాదం పంపిణీ చేయబడింది. ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల హృదయాలను ఆనందంతో నింపాయి.

## భారీ వర్షాల పట్ల సాగు నీటిని నియంత్రించాలి.......

# జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి



(నల్లగొండ జిల్లా ప్రతినిధి)షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:14 ప్రజలు నిరంతర వర్షాల దృష్ట్యా భారీ వర్షాలు వస్తే, అత్యవసర సమయంలో అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆమె హాలియా 17 వ మైలు రాయి వద్ద, అలాగే 42 వ మైలు రాయి దేవులపల్లి వద్ద నాగార్జున సాగర్ ఎడమకాలువ ఎస్కేప్ ఛానెల్స్ ను పరిశీలించారు.అత్యవసర పరిస్థితులలో నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,తక్షణమే నీటిని ఎస్కేప్ ఛానెల్ ద్వారా స్ట్రీమ్ కు పంపించాలన్నారు.




## ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి రాష్ట్ర , జిల్లా భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు ఈరోజు భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్, యువమోర్చా మండల అధ్యక్షులు చిలువేరు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమం తరిగొప్పుల మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందే విధంగా ర్యాలీలో స్వాతంత్ర అమరవీలను కొనియాడుతూ నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ మన జాతీయ పతాకం ప్రతి ఒక్కరి ఇంటిపై ఎగరవేయాలని దేశం పట్ల ప్రజలు ముఖ్యంగా యువత ఎల్లప్పుడూ ప్రేమను చాటాలని మేము సైతం అంటూ దేశ సేవలో ముందు వరుసలో ఉండాలని 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా ఎదగడం భారతీయులకు ఎంతో గర్వకారణం అని అన్నారు. శత్రు దేశాలకు వణుకు పుట్టే విధంగా భారత సైన్యం శక్తివంతమైంది అన్నారు. దీనికి నిదర్శనం మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ విజయం అన్నారు ఈ కార్యక్రమంలో తిరంగా ర్యాలీ ప్రోగ్రాం కన్వీనర్ ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి,గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మూడవత్ రాజు నాయక్, బూత్ అధ్యక్షులు బెల్లం రమేష్ ,సుధాకర్, ప్రవీణ్ నాయక్, రాజశేఖర్ చారి, ముప్పిడి రమేష్ ,సాంబరాజు బాలయ్య, సాగర్ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల లో టిడిపి వైసిపి పై ఘనవిజయం.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు దోమల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ, మాజీ సీఎం జగన్ సొంత నియోజకవర్గంలోని పులివెందులలో జడ్పీటీ స్థానం టిడిపి మా రెడ్డి లతా రెడ్డి అత్యధిక మెజార్టీతోకైవసం చేసుకోవడం జరిగింది .తెలుగుదేశం పార్టీ 6735 ఓట్లు సాధించారు. సమీప అభ్యర్థి వైసీపీ అభ్యర్థికి హేమంత్ రెడ్డికికేవలం 683 ఓట్లు మాత్రమే వచ్చాయి. మా యొక్క తెలుగుదేశం పార్టీ అభివృద్ధి పనులను చూసుకొని ఆ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీనిజడ్పిటిసి అభ్యర్థిని గెలిపించడం జరిగింది. అదేవిధంగా తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ మర్రిగూడ మండలం 18 గ్రామ పంచాయతీలో రానున్న స్థానిక ఎలక్షన్లో తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని పేర్కొన్నారు. పులివెందులలో జడ్పీటీ స్థానం టిడిపి కైవాసం చేసుకున్నందుకు మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సంబరాలతో బాణసంచాలు పేల్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మర్రిగూడ మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ పోలే మల్లయ్య, దేవరకొండ సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాములు, మర్రిగూడ మండల ఉపాధ్యక్షులు చిన్న, లెంకలపల్లి టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు వరికుప్పల శ్రీనివాస్, వీరమల్ల మల్లేష్, బీసీ సెల్ అధ్యక్షులు సత్తయ్య, వి. సత్యనారాయణ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## రాజగోపురంలో ప్రత్యేక పూజలు



ప్రజాగొంతుక(పాపన్నపేట, ఆగస్టు 14)ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. సింగూరు ప్రాజెక్టు గేటు ఎత్తి దిగువకు బుధవారం నీటిని విడుదల చేశారు. దీంతో ఆ నీటి ప్రవాహం ఏడుపాయల దుర్గమ్మ ఆలయం ముందు నుండి దిగువకు కొనసాగుతుంది. కావున దేవస్థాన సిబ్బంది,అర్చకులు గురువారం తాత్కాలికంగా గర్భగుడికి తాళం వేశారు. భక్తులు దర్శించుకోవడానికి రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేసి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు .

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## అధిక వర్షాల నుంచి పత్తి పంటని కాపాడుకుందాం

### చింతకాని మండల ఏవో మానస.....



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుగత రెండు మూడు రోజులుగా చింతకాని మండల వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల పత్తి పంట నష్టానికి గురి అయ్యే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి మానస తెలిపారు. స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ముందుగా పొలంలో నిలిచి ఉన్న వర్షపు నీటిని చిన్న కాలువలు ద్వారా బయటకు పంపేలా చూసుకోవాలన్నారు. అధిక వర్షాల వల్ల పత్తి పంట వేరు వ్యవస్థ ద్వారా పోషకాలను గ్రహించుకోలేదని, కావున నేరుగా మొక్కలపై సూక్ష్మ పోషకాలను పిచికారి చేయడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చునన్నారు. వర్షపు నీరు నిలబడిన చోట సూక్ష్మదాతు లోపం వచ్చే అవకాశం ఉందన్నారు. సూక్ష్మ దాతు లోపం నివారణకు 10 గ్రాములు యూరియా లేదా 19:19:19, లేదా13:0:45 లీటర్ నీటిలో కలుపుకొని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

## నేతాజీ యూత్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో నేతాజీ యూత్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తాడుక అరవింద్, పెదవెల్లి భాను ప్రసాద్ ఉపాధ్యక్షుడిగా, పొనగంటి విష్ణు కార్యదర్శిగా, చెట్పల్లి చక్రధర్ సలహాదారులుగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కుక్కల మధు, కడువా మనోజ్, గడ్డం రాజు, వొళ్ళలా శ్రీను, యాళ్ల అనిల్, గడ్డం సాయిరాం, దారం భగత్, గణేష్,గుండేటి భగత్,కడువా మధు, ముత్యపు మధు, బత్తిని తరుణ్,మర్రి శ్రీకాంత్, అన్నారపు నితిన్, గుండేటి కిరణ్, గౌరపల్లి మనోజ్, ముదిగొండ కృష్ణ, రోహిత్, నేరెళ్ల శేఖర్,మర్రి మనోజ్,గుర్రం మనోహర్, మనోజ్ నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విభజన గాయల స్మారక దినోత్సవం



ప్రజా గొంతుక/మల్యాల బిజెపి మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో విభజన గాయాల స్మారక దినం సందర్భంగా దేశ విభజన సమయంలో నెలకొన్న భయానక పరిస్థితుల్లో ప్రాణత్యాగాలు చేసిన వారిని స్మరించుకుంటూ ముత్యంపేట గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంఘని రవి. సామ మైపాల్ రెడ్డి .పన్నాటి మల్లేశం. కోన శ్రీనివాస్. సంత శ్రీకాంత్ రెడ్డి. పొన్నగంటి గౌతం. పొన్నగంటి రాఘవేంద్ర. అరవింద్. ఆంజనేయులు. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక )ఆగస్టు 14 వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అధ్యక్షతన జిల్లా సమకృతి కార్యాలయంలో గురువారం రోజు నూతనంగా వనపర్తి జిల్లాకు రెవిన్యూ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి విచ్చేసిన ఖీమ్యా నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పూల మొక్క అందించడం జరిగినది ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్ పెద్దమందడి మండల పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్ శ్రీరంగాపురం మండల పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ పెబ్బేరు బీసీ సెల్ ప్రెసిడెంట్ సాదేవుడు ముదిరాజ్ అయ్యవారిపల్లె కురుమన్న సాగర్ తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో జలంధర్ రెడ్డి

వలిగొండ ఆగస్టు 14 ప్రజా గొంతుక ప్రతినిధి మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం రెడ్ల రేపాక గ్రామాల లో ఇందిరమ్మ ఇండ్లను వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి గురువారం సందర్శించారు ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులతో మాట్లాడారు తొందరగా ఇండ్లుపూర్తి చేయాలని ఆయన సూచించారు ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పకడ్బందీగా ముందస్తు చర్యలు తీసుకోవాలి



వనపర్తి జిల్లా(ప్రజా గొంతుక)ఆగస్టు 14తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు తీసుకోవాల్సిన అప్రమత్తత పై గురువారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలసి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీల తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వనపర్తి జిల్లా నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గత 24 గంటల్లో కొన్ని మండలాల్లో భారీగా మరికొన్ని ప్రాంతాల్లో మోస్తారు వేషాలు పడ్డాయని, ఎలాంటి ప్రాణ నష్టం కానీ ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు. రానున్న రెండు మూడు రోజులు సైతం వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖా ఇచ్చిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని, విపత్కర పరిస్థితి ఏర్పడితే ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉన్నట్లు తెలిపారు.జిల్లా యంత్రాంగం అన్ని రకాల సహాయ సామాగ్రితో పోలీస్, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోనీ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లను, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వనపర్తి జిల్లాలోని ఘనపూర్ మండలంలో 116 మిల్లీ మీటర్లు, పెద్దమందడి 103, కానాయపల్లి గోపాల్పేట్, వనపర్తి మండలాల్లో 98 మిల్లీ మీటర్లు, విలియం కొండ , మీరాస్పల్లి, ఆత్మకూర్, సోలిపూర్, రేవల్లి, మదనాపూర్, పానగల్, అమరచింత, యేదుల మండలాల్లో 60 నుంచి 95 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా మిగిలిన ప్రాంతాల్లో మోస్తారు వర్షాలు కురిసినట్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్షాల వల్ల జరిగే సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాలకు అండగా ఉంటుందని, కలెక్టర్లు జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉంచి ఎక్కడ ఆస్తి ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువులు, కుంటలకు గండ్లు పడితే వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు. రానున్న రోజుల్లో సైతం అప్రమత్తంగా ఉండాలని, అధికారులు, సిబ్బందికి ఎలాంటి సెలవులు ఇవ్వడం లేదని అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజలకు అండగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు పూర్తి అయ్యాక పాడైపోయిన రోడ్లు వెంటనే మరమ్మతులు చేయించాలని డ్రైనేజీ లు శుభ్రం చేయించాలని ఆదేశించారు. జిల్లాలలో ఎక్కడైనా పంట నష్టం జరిగి ఉంటే సర్వే చేయించి నివేదిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, జిల్లా నుండి ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖిమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న మరో మూడు రోజులు వనపర్తి జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఎలాంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా పకడ్బందీగా ముందస్తు చర్యలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక)ఆగస్టు 14 తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు తీసుకోవాల్సిన అప్రమత్తత పై గురువారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలసి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీల తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో వనపర్తి జిల్లా నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో గత 24 గంటల్లో కొన్ని మండలాల్లో భారీగా మరికొన్ని ప్రాంతాల్లో మోస్తారు వేషాలు పడ్డాయని, ఎలాంటి ప్రాణ నష్టం కానీ ఆస్తి నష్టం జరగలేదని తెలిపారు. రానున్న రెండు మూడు రోజులు సైతం వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖా ఇచ్చిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని, విపత్కర పరిస్థితి ఏర్పడితే ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉన్నట్లు తెలిపారు.జిల్లా యంత్రాంగం అన్ని రకాల సహాయ సామాగ్రితో పోలీస్, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోనీ లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లను, శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వనపర్తి జిల్లాలోని ఘనపూర్ మండలంలో 116 మిల్లీ మీటర్లు, పెద్దమందడి 103, కానాయపల్లి గోపాల్పేట్, వనపర్తి మండలాల్లో 98 మిల్లీ మీటర్లు, విలియం కొండ , మీరాస్పల్లి, ఆత్మకూర్, సోలిపూర్, రేవల్లి, మదనాపూర్, పానగల్, అమరచింత, యేదుల మండలాల్లో 60 నుంచి 95 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా మిగిలిన ప్రాంతాల్లో మోస్తారు వర్షాలు కురిసినట్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్షాల వల్ల జరిగే సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాలకు అండగా ఉంటుందని, కలెక్టర్లు జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉంచి ఎక్కడ ఆస్తి ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువులు, కుంటలకు గండ్లు పడితే వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు. రానున్న రోజుల్లో సైతం అప్రమత్తంగా ఉండాలని, అధికారులు, సిబ్బందికి ఎలాంటి సెలవులు ఇవ్వడం లేదని అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రజలకు అండగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు పూర్తి అయ్యాక పాడైపోయిన రోడ్లు వెంటనే మరమ్మతులు చేయించాలని డ్రైనేజీ లు శుభ్రం చేయించాలని ఆదేశించారు. జిల్లాలలో ఎక్కడైనా పంట నష్టం జరిగి ఉంటే సర్వే చేయించి నివేదిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, జిల్లా నుండి ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖిమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీపురం గ్రామంలో విషాదం బండ్ల వాగులో గల్లంతైన గిరిజన మహిళ

వెంకటాపురం ఆగస్టు 14 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్: ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, పాత్రాపురం గ్రామపంచాయతీ, లక్ష్మీపురం గ్రామానికి చెందిన చెందిన ఇర్ప లక్ష్మి,వయసు(48) అనే గిరిజన మహిళ గ్రామ సమీపంలో ఉన్న బండల వాగు దాటుతుండగా ప్రవాహం లో కొట్టుకుపోయినది. ఆమె కుమారుడు వాగు దాటి బర్లగూడెం గ్రామం, వెళ్ళాడు.కొద్దిసేపటి క్రితం లక్ష్మి,వాగు దాటే ప్రయత్నంలో ఎవరి సహాయం లేకుండా వాగు దాటే క్రమంలో గల్లంతైనది.గురువారం ఉదయం 10 గంటలకు సమాచారం తెలిసి పోలీసులకు సమాచారం ఇచ్చారు ఉదయం గ్రామస్తులు మరియు పోలీసులు సంయుక్తంగా వాగు దగ్గరికి వెళ్లి తప్పిపోయిన ప్రదేశానికి ఒక కిలోమీటర్ వాగు పరివాహక ప్రాంతం వెతకగా కొద్ది దూరంలో లక్ష్మీ మృతదేహం లభ్యమైనది. మృతదేహాన్ని వెంకటాపురం, గవర్నమెంట్ హాస్పిటల్ కి పోస్టుమార్టం చేయడానికి తరలించారు. ఈ యొక్క మృతిపై అనుమానంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. లక్ష్మీ మృతి పట్ల మట్లగుడం మరియు లక్ష్మీపురం పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర విషాదం చోటుచేసుకున్నది. ఈ మృతి పట్ల పూర్తి సమాచారం పోలీసుల విచారణలో తెలియాల్సి ఉన్నది.




## శ్రీరామ థియేటర్లో ఎన్టీఆర్ ఫ్యాన్స్ 2000 మందికి అన్నదాన

**వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక) ఆగస్టు 14**

వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీరామ థియేటర్ లో గురువారం రోజు వార్ 2సినిమా విడుదల సందర్భంగా వనపర్తి ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ తరపున, ఫ్యాన్స్ వనపర్తి ఎన్టీఆర్ సేవాసమితి వనపర్తి జిల్లా కు 2000 మందికి అన్నదాన జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు మాట్లాడుతూ .. వనపర్తి జిల్లాలో మా అభిమాని నటుడు జూనియర్ ఎన్టీఆర్ హీరో సినిమా విడుదలైన ఎప్పుడైనా ప్రతి సంవత్సరం ఎన్టీఆర్ సేవ సమితి ఆధ్వర్యంలో మా ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు అన్నదాన కార్యక్రమం చేపడతామని వారు అన్నారు కార్యక్రమం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో నందమూరి అభిమానులు ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మొదటి బెనిఫిట్స్ షో నుంచి థియేటర్ రాత్రి 9 గంటల వరకు అభిమానుల కోలాహలం బాణాసంచ తో ఆనందింపజేశారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 15 ఆగస్టు 2025



# పేద ఆర్యవైశ్యులకు అండగా నిలవాలి

సహకరించిన దాతలకు ధన్యవాదాలు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:పేద ఆర్యవైశ్యులకు ఆపద వస్తే అండగా నిలవాలని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన పేదింటి సరస్వతి పుత్రుడు కొణతం సాయి కార్తికేయ ప్రతిభ జూనియర్ కళాశాలలో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు.సాయి కార్తికేయ తండ్రి అనారోగ్యంతో మరణించడంతో తల్లి రోజు వారి పని చేస్తూ జీవనం కొనసాగిస్తూ సాయి కార్తికేయను చదివిస్తున్నారు.ఇటీవల కార్తికేయ అమ్మమ్మ కూడా అనారోగ్యంతో మరణించడంతో ఆర్యవైశ్యుల సహకారంతో దహన సంస్కారాలు సైతం నిర్వహించారు. వచ్చిన ఆర్థిక సహాయంతో దహన సంస్కారాలను నిర్వహించగా, మిగిలిన ఆర్థిక సహాయము రూ.20 వేల రూపాయలను సాయి కార్తికేయకు కాలేజీ ఫీజుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో సమాచారం తెలుపగా ఎంతోమంది దాతలు స్పందించి ముందుకు రావడం హర్షనీయమని అన్నారు.ఆర్యవైశ్యుల్లో ఉన్న పేదలకు ఏ ఆపద వచ్చిన అండగా నిలిచి, సహాయ సహకారాలు అందించాలని కోరారు.అండగా నిలిచిన దాతలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పురం నాగరాజు,సాయి కార్తికేయలు ఉన్నారు.

# రెండు మూడు రోజులపాటు.భారీ వర్షాలు.జిల్లా. కలెక్టర్.



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు, మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. అదేవిధంగా ఎల్లో అలర్ట్ జారీ చేసిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ తో కూడా మాట్లాడుతూ జిల్లాలో అధిక వర్షాల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా తీసుకుంటున్న చర్యలను తెలుసుకున్నారుఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.సెలవుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు.రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ అధిక వర్షాలు కురిచినా జిల్లాలో ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం సంభవించకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 43 లో లెవెల్ కాజ్వేలు ఉన్నాయని ప్రస్తుతం వాటిపై నుంచి ఎలాంటి వరద నీరు ప్రవహించడం లేదని ముందస్తు చర్యగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, గ్రామపంచాయతీ, పోలీస్, రెవెన్యూ అధికారులతో టీమ్స్ ఏర్పాటు చేసి వరద పరిస్థితిని సమీక్షిస్తున్నామని అవసరమైతే ప్రజల రాకపోకలు మరియు వాహనాల రాకపోకలు ఆపివేస్తామని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు మరియు మున్సిపాలిటీల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టామ్.. టామ్ వేయించామని, మత్స్యకారులు చేపలు పట్టడానికి వెళ్లకుండా పర్యవేక్షిస్తున్నామని, డిచ్పల్లి లో ఉన్న ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేస్తున్నామని, ప్రతి మండలంలో జెసిబి, మరియు టోయింగ్ మిషన్లను అందుబాటులో ఉంచామని, వరద విధులలో పాల్గొనే సిబ్బందికి రెయిన్ కోట్స్, ఇతర సామాగ్రి అందించామని అవసరమైతే బాధితులను తరలించడానికి పాఠశాలలు, గ్రామపంచాయతీ భవనాలు మరియు ఫంక్షన్ హాల్ లో రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్, డిపిఓ, సిపిఓ, డిఎంఅండ్ హెచ్ ఓ, ఎస్ఇ ఎలక్ట్రిసిటీ, డీఈవో, జిల్లా వ్యవసాయ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామారెడ్డి మండల సీపీఐ పార్టీ సమావేశం.



ప్రజా గొంతుకిక. రామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం లో. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ . ఏ ఐ టి యు సి. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి మరియు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఈ బాలరాజ్ హాజరు కావడం జరిగింది....... ఈ సందర్భంగా భారతదేశం పై 50./. సుంకం రద్దు చేయాలని సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా భారతదేశం పైన 50 శాతం సుంకాన్ని విధించడాని వ్యతిరేకిస్తూ క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్పొరేట్ అనే నినాదంతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశంను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్న అమెరికా సామ్రాజవాద కార్పోరేట్ బహుళ జాతి కంపెనీలు వ్యవసాయ. కార్పొరేట్ కంపెనీల వెంట వెళ్ళిపోవాలని. భారతదేశ రష్యా నుండి ఆయిలు కొంటున్నారని నేపథంతో ఎగుమతి దిగుమతి పై 50 శాతం సుంకం విధించడం ఏమైనా చర్యని వారన్నారు ఇప్పటికీ నిత్యవసర ధరలు. ఆకాశంలో అంటుతున్నాయని వాటిని తగ్గించకపోగా ప్రయత్నం చేయని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు ప్రపంచ యుద్ధాలను ఆపే శక్తి ఉన్న చెప్పుతున్న మన ప్రధాని ట్రంపు నుండి భారతదేశంపై 50 శాతం సుంకం రద్దు చేయడంలో ఎందుకు విఫలం అయ్యారని దేశ రైతుల పండించిన ధాన్యాలకు పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని ఎన్నో సంవత్సరాలుగా పోరాట నిర్వహించిన పట్టించుకోలేని కేంద్ర ప్రభుత్వము వ్యవసారంగాన్ని పట్టించుకోలేదని వారి లాభ కోసం దేశ స్వతంత్రం కోసం అనంతరం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 44 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడలుగా తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని వారన్నారు ఎనిమిది గంటల పని నుండి 12 గంటల పని కేంద్ర ప్రభుత్వము పెంచడం జరిగిందని ఇప్పటికైనా. భారతదేశం పై. 50 శాతం సుంకం ను రద్దు చేయాలని నేను ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సమావేశంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ . దశరథ్. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజ్. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు హైదర్ రాజేందర్ సుకృద్దీన్ బడా హైదర్ రాములు శ్రీనివాస్ జలాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




# అంగన్వాడి విద్యార్థులకు అన్నప్రాసన చేసిన ఎమ్మెల్యే

వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక )ఆగస్టు 14వనపర్తి జిల్లా కేంద్రంలోని పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ అంగన్వాడి కేంద్రంలో గురువారం నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై విద్యార్థులకు అన్నప్రాసన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలను సైతం బలోపేతం చేస్తున్నామని కేంద్రాలకు వచ్చే చిన్నారులకు నాణ్యమైన పూర్వపు విద్యను అందించాలని ఎమ్మెల్యే అంగన్వాడి టీచర్లను ఆదేశించారు అనంతరం అంగన్వాడీ టీచర్లు ఎమ్మెల్యే కి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జడ్పిటిసివెంకటస్వామి, మాజీ ఎంపిటిసి సత్యారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, బాబూరెడ్డి, వెంకట్రామిరెడ్డి, టైలర్ రవి, గట్టు యాదవ్, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఉధృతంగా ప్రవహిస్తున్న లింగం దన వాగు : బండెల రాజేందర్ రెడ్డి

మూడు రోజుల వర్షాలతో మూడోసారి ప్రవాహం రైతుల సంతోషంచెరువులు అలుగు భూగర్భ జలాలు పెరిగి బోర్లలో సమృద్ధిగా నీరుప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనషాద్‌నగర్, ఆగస్టు 14 (ప్రజా గొంతుక):కేశంపేట మండలం లింగం దన గ్రామంలో కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు పొంగిపొర్లుతున్నాయి. చెరువుల నీరు వాగుల వెంట ఉధృతంగా ప్రవహిస్తూ, గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న వాగు వద్ద భారీ నీటి ప్రవాహం ఏర్పడింది. ఈ దృశ్యాన్ని వీక్షించేందుకు గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల నివాసితులు పెద్ద సంఖ్యలో చేరుతున్నారు.చెరువులు అలుగు మారం కావడంతో గ్రామ పెద్దలు, రైతులు, ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాగుల పక్కన ప్రజలు సంచరిస్తూ వర్షం తెచ్చిన సహజ సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండెల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..గత మూడు రోజుల వర్షాల కారణంగా లింగం దన వాగు ఈ ఏడాది మూడోసారి ప్రవహిస్తోంది. భూగర్భ జలాలు పెరగడంతో బోర్లలో నీరు సమృద్ధిగా లభిస్తోంది. దీంతో రైతులు సంతోషంగా ఉన్నారు" అని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా యువకులు, చిన్న పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, తీగలు, పెద్ద చెట్ల కింద నిలబడకూడదని, పాత ఇండ్ల సమీపంలో నివసించకూడదని హెచ్చరించారు.లింగం దన యువ నాయకులు నరేష్ మాట్లాడుతూ %-% "వర్షాలు గ్రామానికి జీవం పోశాయి. చెరువులు నిండడంతో పంటల పట్ల రైతుల నమ్మకం పెరిగింది. ఈ సీజన్‌లో మంచి దిగుబడులు వస్తాయని ఆశిస్తున్నాం. వర్షాకాలంలో రహదారులపై జారి పడే ప్రమాదం, చెరువులు%-%వాగుల్లో మునిగే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఎవరూ నిర్లక్ష్యం చేయరాదు" అని సూచించారు.



# కొండలరావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి.


శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 14:మెదక్ జిల్లా.నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మరియు మెదక్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, శివంపేట మండల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు తల్లి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సొసైటీ చైర్మన్ రాజు యాదవ్ మరియు ముఖ్య నాయకులు ఉన్నారు.



# సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్న రాము,యాదగిరిలకుఘన సన్మానం

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు14// హత్నూర మండలం కాసాల గ్రామ ముదిరాజ్ సంఘానికి డాక్టర్ ఆందోలు రాము తమ నాన్న కీర్తి శేషులు ఆందోలు శంకరయ్య జ్ఞాపకార్థం సొంత డబ్బులతో బోరు బావి వేయించారు.అదేవిధంగా అందో లు యాదగిరి ఎ ఎస్ ఐ సంఘం అభివృద్ధికి ఒక్క లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.వీరిద్దరూ కూడా సంఘం ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేసినందుకు వారికి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ రాము మరియు యాదగిరి లు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుకుంటూ వారి కుటుంబం ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వై.భిక్షపతి,సున్నం బాలేష్, బడం పేట వీరేష్, కోటంల వెంకటేష్,కోటంల సురేష్, ఆందోలు రాములు, ఆందోలు ఆశయ్య, ఆందోలు నాగేష్, ఆందోలు రామ కిష్టయ్య,చేరుముందటి ఆశయ్య, ఆందోలు శరత్ చంద్ర, ఆందోలు నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

# జీడిమెట్ల లో హర్ గర్ తిరంగా - దేశభక్తి ర్యాలీ



కుత్బుల్లాపూర్ ఆగస్టు 14 ( ప్రజా గొంతుక )భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ గర్ తిరంగా అబ్యాన్ కార్యక్రమం లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించిన హర్ గర్ తిరంగా ర్యాలీలో పాల్గొని, ప్రతి ఇంటికి త్రివర్ణ పతాకం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ,బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చేరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,నార్లకంటి దుర్గయ్య, నార్లకాంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, గంగాధర్, చక్రి, మాహేష్, ప్రసాద్ శర్మ, రమేష్ సతీష్, అరవింద్, యశ్వంత్, పాపయ్య, సాయి, వీరేశం, అంజయ్య, వెంకీ, రవీందర్, శ్యామ్, శ్రీకాంత్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఈ నెల 19న జరగబోయే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకనువిజయవంతంచేయండి



– – ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల చేయూత పెన్షన్ దారుల పెన్షన్ పెంచాలి బండారి సురేందర్ మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులుగద్దల సుకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో వికలాంగులకు మరియు ఇతర పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ పెంచాలని, లేకపోతే ముఖ్యమంత్రి పదవి నుండి తప్పుకోవాలని ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగలు డిమాండ్ చేశారు.ఈ నెల 19న స్టేషన్ ఘనపూర్‌లో జరగబోయే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం, ఈ రోజు ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎమ్మెస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన సమావేశం జరిగింది.ముఖ్య అతిథులుగా బండారి సురేందర్ మాదిగ, గద్దల సుకుమార్ మాదిగలు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి వికలాంగులకు 4016 మరియు చేయూత పెన్షన్ దారులకు 2016 వస్తున్న పెన్షన్‌ను వరుసగా 6000 మరియు ?4000కు పెంచుతామని హామీ ఇచ్చి, ఆ హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు.ఆంధ్రప్రదేశ్‌లో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ వికలాంగులకు 6000, చేయూత పెన్షన్ దారులకు 4000 ఇస్తున్నారని, అలాగే కండరాల క్షీణత ఉన్న వికలాంగులకు15000 ఇస్తున్నారని తెలిపారు.కానీ మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో మాత్రం పెన్షన్ పెంచకుండా,ఎమ్మెల్యేల జీతాలు మాత్రమే పెంచుతున్నారని మండిపడ్డారు.స్టేషన్ ఘనపూర్ పరిధిలోని వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు,మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే పోరాటంలో పెద్ద సంఖ్యలో పాల్గొని,ఆగస్టు 19న జరిగే సన్నాహక సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాదిగ యువసేన జాతీయ నాయకులు చాతల్లా శివ మాదిగ, బొడ్డు శాంతి సాగర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు వేలేర్ ఇంచార్జ్ హనుమకొండ మనోజ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ వేలేర్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ,ధర్మసాగర్ మండల అధ్యక్షులు బొడ్డు ప్రణయ్ మాదిగ, పుట్ట ప్రశాంత్ మాదిగ, పాడిశెట్టి ప్రతాప్ మాదిగ, పుట్ట ప్రభాకర్ మాదిగ, బొడ్డు సుశీల్ కుమార్ మాదిగ, బొడ్డు దీపాక్ మాదిగ మరియు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఆపదలో అండగా నిలిచిన స్నేహితులు

స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనం చిన్నపెండ్యాల ప్రభుత్వ పాఠశాల ఎస్సెస్సీ 2002–03 బ్యాచ్ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:స్నేహం అనేది కష్టసమయంలో తోడుగా నిలబడినప్పుడే తన అసలైన అర్థాన్ని చూపుతుంది" అనే మాటకు చిన్నపెండ్యాల ప్రభుత్వ పాఠశాల 2002%–%03 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు నిజమైన ఉదాహరణగా నిలిచారు.ఈ బ్యాచ్‌కు చెందిన పెసరు రవీందర్ (జేసీబీ), ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందినవాడు,ఇటీవల తన తండ్రి పెసరు కుమారస్వామిను కోల్పోయాడు.ఈ ఆకస్మిక దుర్ఘటనతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్త తెలిసిన వెంటనే, అతని తోటి స్నేహితులు 25,000 ఆర్థిక సాయం అందించి, అతనికి అండగా నిలిచారు.సహాయానికి ముందుకు వచ్చిన స్నేహితులు సురేష్,ఎండి అసాద్,కీర్తి, నారాయణ,సారంగా,పని, గొడుగు,సాంబరాజు, రాజు, శ్రీనివాస్,వెంకటేష్,బిక్షపతి,సార్ నరేష్, తిరుపతి,భాస్కర్,బాలరాజు,అనిల్, శ్రీనివాస్,చిలుక, అశోక్,చుక్కరాజేష్ తదితరులు ఎవరి వృత్తి, స్థితిగతులు ఎలా ఉన్నా ఒకరి బాధను అందరూ తమ బాధగా భావించి సాయం అందించడం ద్వారా స్నేహబంధానికి ప్రతీకగా నిలిచారు.మానవత్వానికి ముద్రపెట్టిన సంఘటన ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు ఒకరి ఆపదలో అందరూ కలసి నిలబడి మానవత్వానికి ముద్రపెట్టిన సంఘటన వీరి త్యాగం పరస్పర విశ్వాసం నిస్వార్థ సహకారం సమాజంలో మరెందరికో ప్రేరణనిస్తోందిమనిషి వద్ద సంపద స్థానం ఎంత ఉన్నా ఆపదలో తోడు నిలిచే మనుషులు ఉంటేనే జీవితం సార్థకం అవుతుంది అనే సందేశాన్ని వీరు అందించారుగ్రామస్థుల ప్రశంసలు గ్రామస్థులు పరిచయస్తులు ఈ స్నేహితుల చర్యను అభినందిస్తూ ఇలాంటి మానవీయ విలువలు ప్రతి ఒక్కరిలో పెంపొందాలి అని ప్రశంసించారు నిజమైన స్నేహం అంటే ఇదే అని చెప్పేలా ఈ సంఘటన అందరికీ ఒక ఆదర్శంగా నిలిచింది.

# జాతీయ రహదారిపై నత్త నడక పనులు ఫ్లైవోవర్ల పనులపై ప్రజల ఆగ్రహం

రెండు ఏళ్ళుగా పనులు పూర్తి కాక, రోడ్లు శిథిలావస్థ సుచిత్రా సెంటర్ మేడ్చల్ రూట్ లో వాహనదారుల కష్టాలు హైకోర్టు న్యాయవాది %=×%తో కీలక ప్రశ్నలు ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేసే ఆలోచన రెండేళ్లుగా జాప్యం %–% రోడ్లు శిథిలావస్థలో రోడ్లు కుత్బుల్లాపూర్ ఆగస్టు 14 ( ప్రజా గొంతుక ) బోయినపల్లి చెక్ పోస్ట్ నుంచి మేడ్చల్ వరకు 44 వ జాతీయ రహదారిపై వరుసగా నిర్మిస్తున్న ఫ్లైవోవర్ల పనులు గత రెండు ఏళ్లుగా నత్తనడకన సాగుతున్నాయి. ఈ జాప్యం కారణంగా ప్రతిరోజూ వేలాది మంది వాహనదారులు ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలు, దుమ్ము, కాలుష్యం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు.పనుల ఆలస్యంపై జాప్యం ఎందుకు... పనుల ఆలస్యం వల్ల ఫ్లైవోవర్ల ఇరువైపులా ఉన్న రోడ్లు పూర్తిగా ధ్వంసమైపోయాయి. ముఖ్యంగా సుచిత్రా సెంటర్ రైల్వే స్టేషన్ నుంచి సుచిత్ర కూడలి వరకు సర్వీస్ రోడ్ చెత్త, బండరాళ్లు, నిర్మాణ వ్యర్థాలతో నిండిపోయి, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గుంతలు, ఏర్పడడంతో వాహనాలు నెమ్మదిగా కదలడం వలన ఉద్యోగ రీత్యా ఆలస్యం అవుతుందని వాపోతున్నారు. ఈ మార్గంలో తరచుగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడటం సర్వ సాధారణమైపోయింది.జాతీయ రహదారి ప్రాధికార సంస్థ (%చీనాూ×%) ఈ పరిస్థితిని పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. హైకోర్టు న్యాయవాది కె.వి. రమణమూర్తి ఇటీవల సమాచార హక్కు చట్టం (%=×%) ద్వారా %చీనాూ×%కి కీలక ప్రశ్నలు వేశారు. పనులు ఎందుకు జాప్యం అవుతున్నాయి? పనులు ఎప్పటికి పూర్తి అవుతాయి? నిర్మాణ బాధ్యత ఏ సంస్థకు? సర్వీస్ రోడ్ ఎందుకు రాకపోకలకు అనువుగా లేదు? %–% అనే ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని ఆయన కోరారు.స్థానిక ప్రజల డిమాండ్లు ఫ్లైవోవర్ల పనులను తక్షణం వేగవంతం చేయాలనికోరుతున్నారు. సర్వీస్ రోడ్లను మరమ్మతు చేసి శుభ్రపరచాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం అదనపు సిబ్బంది, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.



# పొద్దుటూరు మూసి వంతెనపై ఐ లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలి

వలిగొండ ఆగస్టు 14 ప్రజా గొంతుక ప్రతినిధి మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామం నుండి వర్కట్పల్లి గ్రామానికి వెళ్లే ముసివంతనపై హై లెవెల్ బెడ్జిని నిర్మాణం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిరిపంగి స్వామి డిమాండ్ చేశారు గురువారం పొద్దుటూరు గ్రామంలో మూసి వంతెన పై ఉధృతంగా ప్రవహిస్తున్న పట్టించుకున్న వారే లేరని.సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిరి పంగి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వాలు పాలకులు మారిన ప్రొద్దుటూరు మూసి నదిపై బ్రిడ్జి నిర్మాణం చేయలేకపోతున్నారన్నారు స్థానిక ఎమ్మెల్యే కుంభము అనిల్ కుమార్ రెడ్డి స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దుబ్బ లింగం ఏలే కృష్ణ వలస లింగం పలుసం బాలయ్య బత్తులనరసింహ బాల శంకర్ బొడ్డు శంకర్ పెద్ద బోయిన బిమరాజు దండు వేణు ధనుంజయ నరసింహ ముత్తయ్య లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి బహుజన సమాజ్ పార్టీ





మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కెవి నరసింహ ప్రజా గొంతుక ప్రతినిధి:–మక్తల్:– 14/08/2025 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బహుజన సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కెవి నరసింహ కోరుతున్నారు అలాగే లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు చెరువులకు వాగులకు నదులకు దూరంగా ఉండాలంటూ అలాగే వర్షాలు పడుతున్నప్పుడు పెద్ద పెద్ద చెట్ల కింద సైతం ఉండరాదని పిడుగుపాటుకు దూరంగా ఉండాలని అలాగే వాగులు కుంటలు చెరువులు నిండుకుండలా మారి అధిక మొత్తంలో నీరు బయటకు వెళ్లి పోతున్న సమయంలో ఎవరు కూడా దగ్గరకు వెళ్లరాదని సూచించారు దగ్గరకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్త పడాలని వర్షాలు పడుతున్న సమయంలో కరెంటు స్తంభాలను ముట్టుకోరాదని చిన్న పిల్లలను సైతం కరెంటు పోల్స్ ని తగలనీయకుండా జాగ్రత్త పడాలని తల్లిదండ్రులకు విజ్ఞప్త చేస్తున్నామం అని ఆయన అన్నారు అలాగే నీటి గుంతలలో ఎక్కడైనా కరెంటు వైర్లు తెగిపడి ఉన్నట్లయితే కరెంటు అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు వర్షాకాలం సీజన్ కావడంతో ప్రతి ఒక్కరు కూడా నీటిని వేడి చేసి చల్లార్చిన తర్వాత తాగి ఆరోగ్యాలు జాగ్రత్త చూసుకోవాలని కెవి నరసింహ కోరారు

# రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుదాం మైలారం సుబ్రహ్మణ్యం



అత్యవసర వేళలో సహాయం అందించడమే నిజమైన మానవత్వంషాద్‌నగర్, ఆగస్టు 14 (ప్రజా గొంతుక): హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రఘు దేవరకొండకు సహాయంగా ముందుకొచ్చారు జ్ఞాన తెలంగాణ షాద్‌నగర్ డివిజన్ రిపోర్టర్ మైలారం సుబ్రహ్మణ్యం. రక్తదానం చేసి ప్రాణ రక్షణలో భాగస్వామ్యం అయ్యారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ౹ "ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి. ఇది కేవలం ఒక దానం కాదు, ప్రాణాలను కాపాడే మానవతా సేవ" అని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ప్రమాదాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన జీవితం గడుపుతూ, రక్తదానం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.గతంలో సామాజిక అసమానతలపై ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకునిగా పోరాడిన సుబ్రహ్మణ్యం, ప్రస్తుతం జర్నలిస్టుగా తన కలంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మానవత్వం కోసం ముందుండే ఆయన సేవా భావం ప్రజల్లో ప్రశంసలు పొందుతోంది.

# స్వర్గీయ శ్రీ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి.




నర్సాపూర్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 14:మెదక్ జిల్లా.శివంపేట మండల భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు నమస్కారం స్వర్గీయ కీర్తిశేషులు శ్రీ లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు నర్సాపూర్ లోని సాయి కంచర్ల ఫంక్షన్ హాల్ లో నాయకురాలు గౌరవనీయులు నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీ సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం మరియు నర్సాపూర్ తాలూకాలోని మండల స్థాయిలో పదవ తరగతిలో టాపర్స్ వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుంది. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని యువకులు,నాయకులు,కార్యకర్తలు,విద్యార్థిని,విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్ కోరుతున్నారు.



# ఆర్థిక సాయం అందజేసిన పబ్బ మహేష్ గుప్తా.


శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 14: మెదక్ జిల్లా.శివంపేట మండలం,పోతుల బోగూడ గ్రామంలో నిరుడి నర్సింలు తల్లి నీరుడి బాలమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అలాగే వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పత్రాల ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,స్వామి గౌడ్,పందుల వెంకటేష్,గద్దె శ్రీకాంత్,గద్దె నెల్లూరు,వెంకటేష్,దుర్గయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 122 కోట్ల ప్రత్యేక బడ్జెట్‌తో తెలంగాణ మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

**ప్రజా గొంతుక ప్రతినిధి:-మక్తల్:-14/08/2025**



తెలంగాణ ప్రభుత్వం మత్స్యరంగ అభివృద్ధి %ు% మత్స్యకారుల సంక్షేమానికి చారిత్రాత్మక అడుగులుతెలంగాణ ప్రభుత్వం చేపల ఉత్పత్తి పెంపు, మత్స్యకారుల జీవనోపాధి బలోపేతం మరియు రాష్ట్ర మత్స్యరంగాన్ని శాస్త్రీయ, స్థిరమైన, సమాజ కేంద్రీకృత విధానంలో అభివృద్ధి పరచేందుకు కట్టుబడి ఉంది.ఈ దిశగా రాష్ట్రంలోని జలాశయాలు, చెరువులు, కాలువలు, నదులు మరియు ఆక్వాకల్చర్ చెరువులను గరిష్ట ఉత్పాదకతకు వినియోగించేందుకు చారిత్రాత్మక ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయి. మొత్తం ?122 కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించడం ద్వారా, రాష్ట్ర మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపబడుతున్నాయి.??చేప పిల్లల %ు% రొయ్య పిల్లల విడుదల కార్యక్రమంచేప పిల్లల విడుదల:మొత్తం 84.62 కోట్ల చేప పిల్లలు విడుదల.వ్యయం: ?93.62 కోట్లు.33 జిల్లాల్లోని 26,326 నీటి వనరులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం.100% ప్రభుత్వ గ్రాంట్‌పై చేప పిల్లల పంపిణీ.??రొయ్య పిల్లల విడుదల:మొత్తం 10 కోట్ల రొయ్య పిల్లలు విడుదల.వ్యయం: ?28.60 కోట్లు.ఎంపిక చేసిన 300 నీటి వనరులు ఈ పంపిణీకి ఎంపిక.100% ప్రభుత్వ గ్రాంట్‌పై రొయ్య పిల్లల పంపిణీ.(చేపలు %ు% రొయ్య పిల్లల పంపిణీ కలిపి వ్యయం ు ?122.22 కోట్లు)??లబ్ధిదారులుప్రత్యక్ష లబ్ధిదారులు: రాష్ట్రంలోని 6,152 మత్స్యకార సంఘాలకు చెందిన 4.21 లక్షల మత్స్యకారులు.పరోక్ష లబ్ధిదారులు: సుమారు 10 లక్షల మంది ు ఆదాయం పెరగడం, జీవనోపాధి స్థిరపడడం.మత్స్యకారుల సంక్షేమ చర్యలు ు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ (2025%-26)%కవరేజ్: 4.21 లక్షల క్రియాశీల మత్స్యకారులు.ప్రమాద మరణం/శాశ్వత వైకల్యం ు ?5,00,000పాక్షిక వైకల్యం ు ?2,50,000ప్రమాదం కారణంగా ఆసుపత్రి ఖర్చు ు ?25,000ప్రీమియం మొత్తం: ?134 లక్షలు ు పూర్తిగా ప్రభుత్వ భారం.??రాష్ట్ర ప్రభుత్వ దృష్టిఈ కార్యక్రమాలు చేపల ఉత్పత్తి మరియు ఉత్పాదకతను గణనీయంగా పెంచడమే కాక, మత్స్యకారుల ఆదాయం, జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాయి.?122 కోట్లకు పైగా కేటాయించడం ద్వారా, మత్స్యరంగ అభివృద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది.??కృతజ్ఞతలు %ు% పిలుపురాష్ట్ర మత్స్యకార సమాజం, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి మత్స్యరంగ అభివృద్ధి మరియు మత్స్యకారుల సంక్షేమానికి చూపిన నిబద్ధతకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.రాష్ట్రవ్యాప్తంగా చేపలు %ు% రొయ్య పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని గౌరవ మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు సమక్షంలో అధికారికంగా ప్రారంభించనున్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు, మత్స్యకార సంఘాల సభ్యులు చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మత్స్యశాఖ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారు విజ్ఞప్తి చేశారు. విడుదలమత్స్యశాఖ మంత్రివర్యులుశ్రీ వాకిటి శ్రీహరి గారుతెలంగాణ ప్రభుత్వం



# బిజెపి నూతన జిల్లా కమిటీ కార్యవర్గాన్ని ప్రకటించిన డి.నారాయణ

**వనపర్తి జిల్లా ( ప్రజా గొంతుక )ఆగస్టు 14**

బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు 421 అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా నెలకు ప్రతి మహిళకు 2500/- నిరుద్యోగులకు 4016/- నిరుద్యోగ భృతి ఆసరా పెన్షన్లు 4000/- దివ్యాంగుల పెన్షన్ 6000/- కళ్యాణ లక్ష్మి కింద లక్షతో పాటు తులం బంగారం 18 ఏళ్ల నిండిన ప్రతి విద్యార్థినికి ఉచిత స్కూటీ జాబ్ క్యాలెండర్ ద్వారా ఏడాదిలోపు 2 లక్షల ఉద్యోగాల భర్తీ ఇందిరమ్మ ఇల్లు పథకాలు అమలు చేయలేక ఘోర వైఫల్యం చెందాడని స్థానిక ఎన్నికలకు వెళ్లే దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డికి లేదని కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయవలసిందేనని 42% రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు పంచుతామంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని దేశంలో మూడు రాష్ట్రాలకు పరిమితమై ప్రజల ఆదరణ పొందలేక రాబోయే బీహార్ ఉత్తరప్రదేశ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓట్ల చోరీ పేరుతో కొత్త నాటకానికి తెర తీశారని ఎలక్షన్ కమిషన్ అధికారికంగా ఫిర్యాదు చేయమంటే పలాయనం చిత్తగించిన కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని రాబోయే రోజుల్లో హస్తం చేతిలో ఉన్న కర్ణాటక హిమాచల్ ప్రదేశ్ తెలంగాణ కూడా చేజారిపోవడం ఖాయమని అప్పుడు రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి సోనియా గాంధీ గాడిద గుడ్డే దిక్కని ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచంద్ర రావు ఆదేశం లో మేరకు నూతన జిల్లా కమిటీ మరియు కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులు బాశెట్టి శ్రీనివాసులు.శ్రీమతి పద్మమ్మ కే శివారెడ్డి గోర్ల బాబురావు రాఘవేందర్ గౌడ్ మొరార్జీ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పి శ్రీనివాస్ గౌడ్ పెద్దిరాజు శ్రీమతి వారణాసి కల్పన కార్యదర్శులుజి సురేందర్ యాదవ్ రామ్ రెడ్డి కావలి తిరుపతయ్య కాటమోని కృష్ణ గౌడ్ గుంటి మణి వర్ధన్ సాగర్ శ్రీమతి సరోజ కోశాధికారి బండారు కుమారస్వామి కార్యాలయ కార్యదర్శి ఆగపోగు కుమార్ మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆనంద్ కుమార్ ఐటీ ఇన్చార్జ్ జి ఆంజనేయులుఈ కార్యక్రమంలోసర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర రెడ్డి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ప్రాథమిక బాలికల ఉ/మీ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:14 నల్లగొండ షేర్ బంగ్లా వద్ద ఉన్న మాల్ బౌలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా కుల మతాలకు అతీతంగా విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో కోలాటం ఆట పాటలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఆనంద ఉత్సవాలతో ఉట్లు కొట్టారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలోహెడ్మాస్టర్ ఎండి.యూసుఫ్, ఉపాధ్యాయులు ,హబీబ్ రెహమాన్ జుబేర్,యాలాద్రి, సుశీల, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు



# గత మూడు రోజులగా మంచి నీరు లేక అవస్థలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం మల్లారం గ్రామంలో గత మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మరమ్మతు సమయంలో పైప్ లైన్ పగలడంతో ఇబ్బందిగా మారింది.గ్రామంలో భగీరథ నీరు రాకపోతే అత్యవసర నీటి వినియోగం కోసం గత వేసవి సీజన్లో అనాలోచితంగా వేసిన బోర్ నీరురాకపోవడం తో నిరూపయోగంగా ఉంది అధికారులు చర్యలు తీసుకొని గ్రామానికి త్రాగు నీరు వచ్చేలా చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు.



# 108 సిబ్బంది సమయ స్ఫూర్తితో గర్భిణీ మహిళకు సుఖ ప్రసవం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మీనాక్షి పురిటి నొప్పులు కావడంతో వారి కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి సమాచారం అందించారు.వెంటనే స్పందించిన 108 సిబ్బంది. పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీని మల్కాపురం నుండి చౌటుప్పల్ పిహెచ్సికి తీసుకు వెళ్తున్న సమయంలో పురిటినొప్పులు ఎక్కువ కావడంతో కాన్పు చేయాలని గమనించిన ఏఎంటి వినయ్ కుమార్ అంబులెన్స్ లోనే ఉదయం 3 గంటల 35 నిమిషములకు ప్రసవం చేయడం జరిగింది. మీనాక్షి పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చింది.తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం కోసం పిఎచ్సిసి చౌటుప్పల్ కు తీసుకెళ్లడం జరిగింది. కానుపు చేసిన ఏటీమ్ వినయ్ కుమార్ పైలెటీ లింగస్వామి లను మీనాక్షి కుటుంబ సభ్యులు ప్రశంసించారు.








# అధిక వర్షాలు-పత్తి పంట సంరక్షణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలోని దిడుగుపాడు గ్రామంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర ప్రత్తి పొలాలను సందర్శించడం జరిగింది. ప్రస్తుతం మండలంలో కురుస్తున్న వర్షాలకు పత్తి పంట దెబ్బతినే అవకాశం ఉంది. కావున రైతులందరూ ఎప్పటికప్పుడు తమ పొలంలోని నీరు బయటకు వెళ్లి పోయేలా చిన్నచిన్న కాలువలు చేసుకోవాలి అని తెలియజేశారు. ఎక్కువ నీరు నిలబడిన చోట సూక్ష్మధాతులోపం వచ్చే అవకాశం ఉంది అని నీరు నిలబడిన చోట 10 గ్రాముల యూరియాను లేదా 19:19:19 లేదా 13:0:45 లీటర్ నీటిలో కలుపుకొని వారంలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలని తెలియపరిచారు. అంతేకాకుండా ఎండు తెగులు వచ్చే అవకాశం ఉన్నందున దానికి కాను కాపర్ ఆక్సి క్లోరైడ్ మూడు గ్రాములు లేదా కారబేండెజిమ్ 1 గ్రాము లీటర్ నీటిలో కలిపి మొక్క వేరు వ్యవస్థ తడిచేలా పిచికారి చేసుకోవాలని వివరించారు. యూరియా ని ఒకేసారి కాకుండా 20 రోజులు వ్యవధిలో దఫదఫాలుగా ఎకరానికి 20 కేజీల యూరియా మరియు 10కేజీల పొటాష్ తో కలిపి వాడాలని సూచించారు. 90 రోజుల పంటకాలం తర్వాత పైపాటుగా ఎటువంటి ఎరువులను వేయరాదని తెలియజేశారు. రైతులందరూ నానో యూరియా వాడకం అలవాటు చేసుకోవాలని దాని ద్వారా ఖర్చు తగ్గుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ కే సాయి దీక్షిత్ మధిర ఎఈఓ టి.జిష్ణు రైతులు యన్నం కోటేశ్వరరావు దోర్నాల వెంకట రవి మరియు దిడుగుపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణపై డి.ఎం.అండ్. హెచ్.ఓ. జయలక్ష్మి ప్రత్యేక శ్రద్ధ

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 14 /: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రామవరం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మి ఈరోజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవలను సమీక్షించి, రోగులతో నేరుగా మాట్లాడారు.తనిఖీలో భాగంగా డాక్టర్ జయలక్ష్మి నాన్-కమ్యూనికబుల్ డిసీజెస్ తో బాధపడుతున్న రోగులను కలుసుకున్నారు. అధిక రక్తపోటు , చక్కెర వ్యాధి వంటి వ్యాధులు ఉన్నవారికి ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను వివరించారు. సరైన ఆహారపు అలవాట్లు, రోజువారీ వ్యాయామం, మరియు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల ఈ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని ఆమె సూచించారు.గర్భిణీ స్త్రీలతో ప్రత్యేకంగా మాట్లాడిన డాక్టర్ జయలక్ష్మి, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ముఖ్యంగా సికిల్ సెల్ అనీమియా మరియు తలసేమియా వంటి రక్త సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించడం కోసం గర్భిణీలందరూ తప్పనిసరిగా హెచ్ పి సి ఎల్ పరీక్ష చేయించుకోవాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ పరీక్షల వల్ల శిశువులకు జన్మతః వచ్చే జన్యుపరమైన వ్యాధులను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టవచ్చని ఆమె పేర్కొన్నారు.ఈ తనిఖీ సమయంలో ఆమెతో పాటు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాము నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పుల్లా రెడ్డి, డిప్యూటీ డెమో ఎం.డి. ఫైజ్ మొహియుద్దీన్, నర్సింగ్ ఆఫీసర్ శంకరమ్మ మరియు స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.







## చదువు కుంటే అన్ని సాధించవచ్చు

గుత్తా వెంకటరామిరెడ్డి చౌటుప్పల మున్సిపల్ కమిషనర్ ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో గురువారం రోజున స్థానిక కస్తూర్బా స్కూల్లో చిక్క శ్రీను సహకారంతో జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థినిలకు టీ షర్టు, షూస్, బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చదువుకుంటే మన భవిష్యత్తు మారుతుందని అన్నారు. విద్యార్థినిలు సాధించలేనిది ఏమీ ఉండదని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల నందు ఎంతో ప్రావీణ్యమున్న ఉపాధ్యాయులు ఉంటారని. వారు చెప్పిన విధంగా అభ్యసించి మంచి ఉద్యోగాలను సాధించి. తల్లిదండ్రుల పేర్లను, స్కూల్ పేరును నిలబెట్టాలని కోరారు. అనంతరం వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థినులకు టీ షర్ట్ లు, బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాజ్ జగన్నాథ్, కార్యదర్శి అతహార్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, ఉప్పు ఆంజనేయులు, చింతల ప్రభాకర్ రెడ్డి, సంపూర్ణ చారి, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపల్, మరియు ఉపాధ్యాయురాలు పాల్గొనడం జరిగింది.

## శ్రీ చైతన్య పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కార్యక్రమంలో భాగంగా శ్రీ చైతన్య విద్య సంస్థల ఏజీఎమ్ శ్రీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..కృష్ణుడి గొప్పతనం తెలియజేశారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలతో,పాటలతో అలరించారు.బాలకృష్ణుని,గోపికలు వేషధారణలతో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.దీనిలో అకాడమిక్ కో–ఆర్డినేటర్ శ్రీ శివరాం రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయరత్నం, డీన్. శ్రీ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయ ఆర్చ్ పనులు ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో కీర్తిశేషులు గోపాగోని సుజాత జ్ఞాపకార్థంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం ఆర్చి పనుల్లో భాగంగా ఈరోజు ఆర్ఛ్ స్లాబ్ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఆర్చ్ ధాత గోపగోని లక్ష్మణ్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది, అనంతరం దేవాలయ అధ్యక్షులు సందగళ్ళ సతీష్ గౌడ్ తూర్పునూరి రవి గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు,భక్తుల సహకారంతో దేవాలయాన్ని అన్ని రకలుగా అభివృద్ధి చేస్తున్నాం అని ఇంకా ఎవరైనా ఆసక్తిగల భక్తులు ఉంటే దేవాలయాభివృద్ధిలో భాగం కావాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ గుజ్జుల సురేందర్ రెడ్డి అనమోని గోవిందరాజు దండా అరుణ్ కుమార్ బత్తుల విప్లవ గౌడ్ పోలోజు శ్రీధర్ బాబు కాసుల వెంకటేశం గౌడ్ జిట్టగొని గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## మల్దకల్ న్యూ ట్రినిటీ పాఠశాలలో శ్రీకృష్ణామి వేడుకలు...

ప్రజా గొంతుక ప్రతినిధి/మల్దకల్ ( ఆగస్టు 14): మల్దకల్ మండలంలోని ట్రినిటీ హై స్కూల్, శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా అక్షయ రెడ్డి గ్రూప్ అఫ్ స్కూల్స్ యాజమాన్యం,మాట్లాడుతు కృష్ణుడి గొప్పతనం తెలియజేశారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలతో,పాటలతో అలరించారు.బాలకృష్ణుని,గోపికలు వేషధారణలతో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల శ్రీ శభాష్టిన్, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాద అమెరికాకు మోడీ తలవంచోద్దు

చెరుపల్లి సీతారాములు మాజీ ఎమ్మెల్సీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ భారత్ పై అమెరికా సుంకాలతో తీవ్ర నష్టం వస్తుందని సామ్రాజ్యవాద అమెరికాకు భారత్ లొంగొద్దని సిపిఎం పార్టీ చౌటుప్పల మండల మరియు మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం రోజున జరిగిన సంయుక్త సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ చెరిపెల్లి సీతారాములు విచ్చేసి మాట్లాడం జరిగింది. సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్ అధ్యక్షతన సామ్రాజ్యవాదం పై సెమినార్ సమావేశంలో అమెరికా భారత్ పై వేస్తున్న సుఖాలకు వ్యతిరేకంగా పోరాడాలని చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. అమెరికా 50% సుంకాలను మోపిందని ఇప్పటికే ఎగమతులు పడిపోయాయని అన్నారు. సుంకాల భారంతో విదేశాల్లో భారతీయ వస్తువులను ఎక్కువ ధరకు అమ్మాల్సి వస్తుందని అన్నారు. దీంతో కొనుగోలు లేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. అమెరికా సుంకాలతో ఐటీ పరిశ్రమ పడిపోయిందని అన్నారు. కు ఎగుమతి చేసే వస్తువుల పై 50% సుంకాలు విధిస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. కానీ అమెరికా నుంచి భారత్ కు దిగుమతి అయ్యే వస్తువులపై జీరో సుంకాలు ఉండాలంటూ మోడీ ప్రభుత్వం పై ట్రంపు ఒత్తిడి తెస్తుందని విమర్శించారు. అమెరికా ఆంక్షలు విధిస్తుంటే మోడీ ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ఇది దేశానికి అవమానకరమని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగిపోవడం సమంజసం కాదని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం సిపిఎం పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, రాగిరి కిష్టయ్య, చీర్క సంజీవరెడ్డి, అంతటి అశోక్, తడక మోహన్, ఆదిమూలం నందీశ్వర్, కొండే శ్రీశైలం,శ్రీను, బాత రాజు దశరథ, పొట్ట శ్రీను, భావనలపల్లి స్వామి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తూర్పునూరు మల్లేశం, ఎండి రేష్మ, సుదర్శన్, సంజీవ తదితరులు పాల్గొనడం జరిగింది.



# జర్నలిస్టుల సమస్యలపై రాజీలేనిపోరు ఇండ్లస్థలాల కోసం కొత్త విధానం తేవాలి.



టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బసవపున్నయ్య ప్రజా గొంతుక ప్రతినిధి / హనుమకొండ ఆగస్టు 14 : రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై రాజీలేనిపోరాటం చేస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య అన్నారు. ఇండ్లస్థలాల విషయంలో ప్రభుత్వం కొత్త విధానం తేవాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వాలని సూచించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ కార్మిక చట్టాల రద్దుతో కనీస వేతనాలను సైతం కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్లోని త్యాగరాయ గానసభలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. దీనికి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. కొత్త అక్రిడిటేషన్ల ఇవ్వక దాదాపు సంవత్సరం గడస్తున్నదని గుర్తు చేశారు. కొత్త విధానం అమలుచేయడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో వేజ్ బోర్డు అమలుచేయకుండా తాత్సారం చేయడాన్ని ఖండించారు. కార్మిక శాఖ ఇందుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. గతంలోని సుప్రీంకోర్టు తీర్పును అమలుచేయాలని కోరారు. మహిళా జర్నలిస్టులకు రాత్రిపూట పనిచేసే సంస్థ నుంచి ఇంటి వరకు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సీనియర్ ఉ పాధ్యక్షులు రాంచందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు గడుస్తున్నా కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వకపోవడం సరైంది కాదన్నారు. వెంటనే సమాచార శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు గత కార్యకలాపాల నివేదికను ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య సమర్పించారు. చర్చల అనంతరం జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం పలు తీర్మాణాలు చేశారు. జర్నలిస్టులకు ఇండ్లస్థలాల కోసం కొత్త విధానం తేవాలనీ, మీడియా స్వేచ్ఛను కాపాడాలనీ, కొత్త అక్రిడిటేషన్లను మంజూరు చేయాలనీ, చిన్న, మధ్య తరహా పత్రికల సమస్యలను పరిష్కరించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆఫీసు బేరర్లు చంద్రశేఖర్, దయాసాగర్, తాటికొండ కృష్ణ, వెంకటేష్ గుడిగ రఘు, సలీమ, జగదీష్, వెంకటేష్, రాజశేఖర్, నిరంజన్, బిక్షపతి, మణిమాల, నాగవాణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరల త్యాగాలకు ప్రత్యేక ఈ స్వాతంత్ర్యం దినోత్సవం.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు . లాంజపల్లి శ్రీనివాస్తిరుమలాయపాలెం ప్రజగొంతుక ఆగస్టు 15 స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండల ప్రజలకు హృదయపూర్వక స్వాతంత్ర్యం దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ మండల నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు. లంజపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా స్వాతంత్ర్యం దినోత్సవం గురించి ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత దేశ అభివృద్ధికి స్ఫూర్తిదాయక పాత్ర పోషించాలని సూచిస్తూ ఐక్యతతో ముందుకు సాగితేనే శాంతి సామరస్యంతో పాటు దేశ ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత్వం ఇవ్వాలని విజ్ఞానం సాంకేతికతలో భారతదేశం ముందంజలో కొనసాగాలని ఆకాంక్షించారు రైతులు కార్మికులు దేశానికి బలమని గుర్తు చేస్తూ గ్రామీణ అభివృద్ధి ద్వారానే నిజమైన స్వతంత్రం ఫలిస్తుందని తెలిపారు ప్రతి పౌరుడు దేశ ప్రగతి పట్ల దేశభక్తి పట్ల రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశ ఔన్నత్యాన్ని తమ హృదయాలలో నిప్పుకొని భారత దేశ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లేందుకు యువత ముందుకు రావాలని కోరారు తిరుమలాయపాలెం పాలేరు నియోజకవర్గంలో ప్రజలందరికీ హృదయపూర్వక స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## బంజారాగిరిజనులసాంప్రదాయాని కి ప్రతీక తీజ్ పండుగ

తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరిప్రజా గొంతుక న్యూస్‌స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి %-%ప్రసాద్బంజారా గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న తీజ్ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు వేలేరు మండలం చింతల్ తండా గ్రామంలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీహరి పాల్గొన్నారు ఈ సందర్భంగా



బంజారా యువతులు మహిళలు 9 రోజుల పాటు భక్తి-శ్రద్ధలతో పెంచిన గోధుమ మొలకల బుట్టలను తలపై మోసి సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బంజారా గిరిజన మహిళలు యువతులు తీజ్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకుంటారని తెలిపారుప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగలో పాల్గొనడం తనకు గర్వకారణమని చెప్పారుపూర్వకాలం నుండి వస్తున్న ఆచారాలు సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి జె వై ఎం వైస్ ప్రెసిడెంట్ అశోక్ జన్మదిన వేడుకలు...

మాజీ ఎమ్మెల్యే డీకే.భరత సింహారెడ్డి గారి ఆశీస్సులు అందుకున్న బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ అశోక్, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మాజీ శాసనసభ్యులు డీకే.భరత సింహారెడ్డి గారి ఆధ్వర్యంలో కేటి దొడ్డి మండలం బి జె వై ఎం వైస్ ప్రెసిడెంట్ అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసిన అనంతరం మాజీ ఎమ్మెల్యే డీకే.భరత సింహారెడ్డి గారి ఆశీస్సులు తీసుకున్నారు. కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 15 ఆగస్టు 2025

# వాహనదారులకు ఇబ్బంది జరగకుండా చూడాలి



ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వలిగొండ ఆగస్టు 14 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలం నుండి భువనగిరి కి పోయే రహదారి వెంబడి గుంటలు ఏర్పడడంతో వర్షానికి ప్రయాణికులు వాహనదారులు.ఇబ్బంది పడడంతో అనేక వార్తాపత్రికల్లో రావడం వలన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించారు గురువారం రహదారిని ఆర్ అండ్ బి అధికారులతో పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంటనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుంటలను శాశ్వతంగా పరిష్కారం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు ఎమ్మెల్యే వెంట స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్.ఆర్ అండ్ బి అధికారులు నాయకులు పబ్బు ఉపేందర్ బోస్ పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య పలుసం సతీష్ బత్తిని లింగయ్య చిలుగురి సత్తిరెడ్డి బత్తిని నగేష్ తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి చైర్మన్ దొండపాటి, ఖమ్మం మేయర్ నీరజ.



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుచింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ సుజాతల కుమార్తె వివాహ%శీ% సందర్భంగా డిసిసిబి చైర్మన్ దొండపాటి ఖమ్మం మేయర్ నీరజ పలువురు ఆశీర్వచనాలు అందజేసినారు.ఈకార్యక్రమంలో తాహసిల్దార్ కరుణాకర్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ సోయం రఘుమాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు సిపిఐ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డిసిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు మదుపల్లి గోపాలరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు మంకెన రమేష్ రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ చావ అరుణకుమార్ వంకాయలపాటి లచ్చయ్య అంబటి వెంకటి ఆలస్యం బసవయ్య గ్రామ కార్యదర్శి చిరంజీవి వైద్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ కృష్ణారావు డాక్టర్ వేణు ఏఎన్ఎంలు సుజాత పావులూరి మల్లికార్జునరావు నన్నకగోపాలరావు షేక్ మదర్ సాహెబ్ రౌతు అప్పారావుఎల్లంపల్లి సతీష్ కోలేటి నాగేశ్వరరావు ఎల్లంపల్లి చిన్నప్పరావు కొల్లి బాబు నెల్లూరి రమేష్ గుడిపూడి మాధవరావు కోన శ్రీనివాసరావుసామినేని అప్పారావు ఆలస్యం రవి తోటకూరి వెంకట నరసయ్య పూర్ణచంద్ర రాజు పందిరి రామయ్య పొన్నం రామచంద్రరావు తన్నీరు నరసింహారావు నన్నక నాగేశ్వరరావు వెచ్చ రాంబాబు వెచ్చ మంగపతి రావు సామినేని అప్పారావు యలముడి శ్రీనివాసరావు,తాటికొండ రామకృష్ణ మండేపూడి మదన్ ఆళ్ల రవీంద్ర దొండపాటి నాగేశ్వరరావు అంబటి లచ్చయ్య నన్నక రాము బోడెపుడి కిరణ్ పరిటాల లక్ష్మణస్వామి సిరిసాని బాబు వేముల మాధవరావు బల్లి వీరయ్య కాటంనేని పుల్లయ్యఅయినాల నాగేశ్వరరావు వీర వసంతరావు గుడిపూడి మాధవరావురౌతు రవి రైతు నరేష్ ఆలస్యం నాగేశ్వరరావు జంగిలి శ్రీనుకోన శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హర్షిత పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ హర్షిత స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు విద్యార్థి విద్యార్థుల చేత ఈ వేడుకలు పిల్లల మూర్తిమత్వ భావాలను పెంచడానికి సృజనాత్మకత తో పాటు ఇటువంటి కార్యక్రమాలు వేడుకలు పిల్లలను అలవారికతో సమూహంగా కావడానికి మంచి ఒక వేదిక అని ప్రిన్సిపల్ శ్వేతా రాణి డైరెక్టర్ రాజశేఖర్ అలాగే ఇతర ఉపాధ్యాయులు అన్నారు.



# మారుమూల పాఠశాలల్లో ఉపాధ్యాయుల బీభత్స కొరత

డిప్యూటేషన్ దందా వెంటనే ఆపాలి %-% చిట్టెం లక్ష్మీకాంతరెడ్డికొందుర్గు, ఆగస్టు 14(ప్రజా గొంతుక మండలంలోని మారుమూల పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తోందని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి మండిపడ్డారు.కొందుర్గు మండలానికి చెందిన చెరుకుపల్లి, ఆగిర్యాల, ఉమ్మెంతాల, లక్ష్మీదేవునిపల్లి పాఠశాలల్లో పనిచేస్తున్న నలుగురు ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్ పై వెళ్లిపోవడంతో, పేద మరియు దళిత విద్యార్థులు చదువుల నుండి దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చెరుకుపల్లి పాఠశాలలో మిగిలి ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నా, విద్యార్థుల కోసం కృషి చేస్తున్నారని, ఆ ఉపాధ్యాయురాలిని కూడా తరలించడం దారుణమని విమర్శించారు.డిప్యూటేషన్‌కు విద్యాధికారులు సహకరించడం సిగ్గుచేటని, “తమ పిల్లలు ఈ పాఠశాలల్లో ఉంటే ఇలాగే బదిలీ చేస్తారా?” అని ప్రశ్నించారు. వెంటనే ఉపాధ్యాయులను తిరిగి రప్పించకపోతే ప్రభావిత గ్రామాల విద్యార్థులతో జిల్లా విద్యాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం, విద్యా వ్యవస్థపై నియంత్రణ లేకుండా నాశనం చేస్తోందని ఆరోపించారు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం బిజెపి బలంగా పోరాడుతుందని స్పష్టం చేశారు.






# కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు14: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ తల్లి ప్రమాదవశాత్తు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు.వారి మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తిరుమల సువాసిని రెడ్డి,మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, నర్సాపూర్ సొసైటీ చైర్మన్ రాజు యాదవ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ హబీబ్ ఖాన్, రవి గౌడ్ మరియు మండల ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సభను విజవంతం చేద్దాం

మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కొడుదుటి భాను ప్రకాష్ మాదిగ.కులకచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్య నాయకులు పర్యటించారని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కొడుదుటి భాను ప్రకాష్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పరిగి పట్టణానికి రావటం జరుగుతుంది వారి ఆదేశానుసారం తేదీ 16 - 08-2025 శనివారం పరిగి పట్టణంలో వృద్ధులు, వికలాంగులు,వితంతువులతో పెద్ద ఎత్తున పరిగి పట్టణంలోని శారద గార్డెన్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.కావున రాష్ట్ర అధికార ప్రతినిధి,జిల్లా ఇన్చార్జి దుడ్డు రామకృష్ణ,జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు పిల్లి కండ్ల ఆనంద్, కులకచర్ల మండలంలోని పలు గ్రామాలలో కులకచర్ల మండలంలోని ముజాహిద్పూర్,అంతారం, బొమ్మిరెడ్డి పల్లి,బండవెల్లికిచర్ల గ్రామాలలో పర్యటించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని వర్గాల ప్రజలు,వృద్ధులు,వితంతువులు, వికలాంగులు పెద్ద ఎత్తున వేల సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొంపల్లి రమేష్,వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు.




# వరసిద్ది వినాయక దేవస్థానం అభివృద్ధి గణేష్ నవరాత్రులు కార్యక్రమంపై చర్చ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామం పరిదిలొని వర సిద్ది వినాయక దేవస్థానం అభివృద్ధి కోసం ఆలయ నిర్మాణం, సౌకర్యాల మెరుగుదల, శుభ్రతా కార్యక్రమాలు, భక్తుల సౌకర్యార్థం అవసరమైన పనులు వంటి అంశాలను త్వరితగతిన అమలు చేయాలనే ఉద్దేశంతో విరాళ సేకరణ మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడానికి దేవాలయ కమిటీ నిర్ణయించడం జరిగిందని దేవాలయ కమిటీ వారు తెలియజేసారు.అదే విధంగా, రాబోయే గణేష్ చతుర్థి సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కావలసిన ఏర్పాట్లు, ఆర్థిక సహకారం మరియు స్వచ్ఛంద సేవకుల సమన్వయం గురించి కూడా ఈ సమావేశంలో చర్చించబడుతుందనిఈ సందర్భంలో,రేపు 15-08-2025 శుక్రవారం నాడు ఉదయం 10:00 గంటలకులి ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు మరియు ఆసక్తి కలిగిన వారందరూ హాజరై అభిప్రాయాలు తెలియజేసి,కార్యక్రమ విజయానికి సహకరించవలసిందిగా దేవాలయ కమిటీ వారు తెలియ జేశారు.ఇట్లు వరసిద్ధి వినాయక దేవస్థాన కమిటీ





# ఇది రాహుల్ గాంధీ విజయం ప్రజాస్వామ్య విజయం

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 14 ) ఇది రాహుల్ గాంధీ విజయం, ప్రజాస్వామ్య విజయం బీహార్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్ ) కింద తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలు పబ్లిష్ చేయాలని ఎన్నికల కమిషన్ను ఆదేశించిన సుప్రీం కోర్టు.. ఓటరు లిస్టులో ఆ 65 లక్షల మందిని ఎందుకు చేర్చలేదో కారణాలు చెప్పాలన్న సుప్రీం కోర్టు... ఇక ఓట్ల దొంగల బండారం మొత్తం బయటపడే సమయం ఆసన్నమైన్నట్లే...విహారి ఎన్నికలపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు తొలగించిన 65 లక్షల ఓట్లు పేర్లను జాబితా వెబ్సైట్లో పెట్టాలని ఆదేశం అట్లాగే ఎందుకు తొలగించాలో చెప్పాలని ఆదేశం. దీనికి కాను ఈసీకి 48 గంటల సమయం ఇచ్చిన సుప్రీంకోర్టు ఇది ప్రజాస్వామ్య విలువల్ని కాపాడటం, ఇది కాంగ్రెస్ పార్టీ నైతిక విజయం.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిది..

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక//నర్సాపూర్//హత్నూర ఆగస్టు14//అనారోగ్యంతో ఆసుపత్రుల చుట్టూ తిరిగి నష్టపోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం నర్సాపూర్, హత్నూర,మండలాలకు చెందిన లబ్ధి దారుల కుటుంబ సభ్యుల కు నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు లు నిరుపేదలకు వరం లాంటిదని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నయీముద్దీన్, సత్యం గౌడ్, సూరారం నర్సింలు, వినయ్,ప్రసాద్,నరసింహ రెడ్డి,రామ చంద్రా రెడ్డి,వీరేందర్, ఆగమయ్య,కరుణాకర్,శ్రీకాంత్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్,(ఆగస్టు14) సూర్యాపేట: ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటుకొని నేడు నిర్వహించే 79 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని తిరంగా ర్యాలీ లో భాగంగా విద్యానగర్ కళాశాల నుంచి ఎంజీ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో కలిసి తిరంగా ర్యాలీలో పాల్గొని మాట్లాడారు.ర్యాలీలో శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ అనీల్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, అధ్యాపకులు గంజికుంట్ల గోపీనాథ్, శ్రీనివాస్ రెడ్డి,జె, వెంకట్ రెడ్డి, ఉయ్యాల నరసయ్య,కె, వెంకట్, ఆవుల అంజయ్య, మల్సూరు, రమేష్ ,రవళి,నాన్ టీచింగ్ సిబ్బంది లింగయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఆంగ్లకన్ క్లర్జ్ ఎపిస్కోపల్ ఆఫ్ డయాసిస్ మీడియా, కమ్యూనికేషన్ మెంబర్ గా

బిషప్ డా. దుర్గం ప్రభాకర్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ఆంధ్ర ప్రదేశ్ నెల్లూరు పట్టణ కేంద్రం అబైడింగ్ హోప్ చర్చ్ నందు డిప్యూటీ మోడరేటర్ బిషప్ డా యం. టైటస్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ 4 వ హౌస్ ఆఫ్ బిషప్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు భారత దేశ వ్యాప్తంగా అన్నీ రాష్ట్రాల నుండి 70 మంది బిషప్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిదిగా మోస్ట్ రెవరెండ్ డాక్టర్ సి. హెచ్. విజయ్ మోహన్ రావు ప్రిమెట్ ఆర్చ్ బిషప్ ( ఏ. సి. ఇ. డయాసిస్ ) హైదరాబాద్, బిషప్ సి. హెచ్. ప్రవీణ్ ఏ. సి. ఇ డయాసిస్ డైరెక్టర్ పాల్గొని,వరల్డ్ వైడ్ ఆంగ్లకన్ చర్చేస్ మీడియా, కమ్యూనికేషన్ మెంబర్ గా బిషప్ డా. దుర్గం ప్రభాకర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించినదుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిషప్ డా దాస్ ఎల్లం నిజామాబాద్,బిషప్ డా జాన్ కాంతారావు ఖమ్మం, బిషప్ డా ముల్లంగి జాకబ్ రాజు సూర్యాపేట, ఆర్చ్ బిషప్ దయానంద్ హైదరాబాద్, ఆర్చ్ బిషప్ సమర్పణ కుమార్, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, రెవ. యం. రూబెన్, యస్. క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు




# కీ. శే. గూడెం విష్ణువర్ధన్ రెడ్డి పుట్టినరోజు,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరువు ఆగస్టు 14, కీ.శే. గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి రక్తదానం, అన్నదానం కార్యక్రమాలకు హాజరైన మిత్రుడు మాదిరి పృథ్వీరాజ్,పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తనయుడు కీ.శే. గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని జిఎంఆర్ మరియు జివిఆర్ యువసేన ఆధ్వర్యంలో పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసినటువంటి రక్తదానం మరియు అన్నదాన కార్యక్రమాలలో మాదిరి పృథ్వీరాజ్ పాల్గొనడం జరిగింది. అలాగే ఆల్విన్ కాలనీలో మిత్రుడు సల్మాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి తో కలిసి పాల్గొనడం జరిగింది.







# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం ఆగస్టు 14,రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 14 వ బ్లాక్ లో గతంలో ఎప్పుడో వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారు అని మార్నింగ్ వాక్ విత్ అఫీషియల్స్ ప్రోగ్రామ్ లో బస్తీ వాసులు,మహిళలు తెలుపడంతో జలమండలి విభాగం ద్వారా సుమారు 8.50 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మంజూరు చేయించి,ఈరోజు స్థానికుల కోరిక మేరకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించిన స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .వారితో సిఎం మల్లేష్,చాకలి నరసింహ,సత్తయ్య,బసప్ప,జలమండలి సిబ్బంది నాయక్,ప్రవీణ్,యాదగిరి,శ్రీకాంత్,ఖాజా పెద్ద ఎత్తున మహిళలు



# సంఘం అభివృద్ధికి సహరించిన రాము,యాదగిరిలకుఘన సన్మానం

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు14// హత్నూర మండలం కాసాల గ్రామ ముదిరాజ్ సంఘానికి డాక్టర్ ఆందోలు రాము తమ నాన్న కీర్తి శేషులు ఆందోలు శంకరయ్య జ్ఞాపకార్థం సొంత డబ్బులతో బోరు బావి వేయించారు.అదేవిధంగా అందో లు యాదగిరి ఎ ఎస్ ఐ సంఘం అభివృద్ధికి ఒక్క లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.వీరిద్దరూ కూడా సంఘం ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేసినందుకు వారికి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ రాము మరియు యాదగిరి లు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుకుంటూ వారి కుటుంబం ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వై.భిక్షపతి,సున్నం బాలేష్, బడం పేట వీరేష్, కోటంల వెంకటేష్,కోటంల సురేష్, ఆందోలు రాములు, ఆందోలు ఆశయ్య, ఆందోలు నాగేష్, ఆందోలు రామ కిష్టయ్య,చేరుముందటి ఆశయ్య, ఆందోలు శరత్ చంద్ర, ఆందోలు నర్సింలు, తదితరులు పాల్గొన్నారు



# ఇందిరా మహిళా శక్తి పథకం అంశాలపై శిక్షణ...

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం జరిగిన గ్రామా సంఘాల పాలకవర్గ సభ్యులకు మరియు విఓఏలకు ఇందిరా మహిళా శక్తి మిషన్ అంశాల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి పథకం లో భాగంగా ప్రతి మహిళా సంఘం లో ఉండే విధముగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు సంఘంలో లేని మహిళలను గుర్తించి నూతన సంఘాలు ఏర్పాటు చేయడం లేక ఇదివరకే ఉన్న సంఘంలో చేర్పించడం తో పాటు కిశోర భాలికలు 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలను కూడా సంఘం గా ఏర్పాటు చేయడం మరియు పొదుపులు జమ చేసుకునే అలవాటు చేసుకునే విధముగా తయారు చేయడం దివ్యంగుల సంఘాలు ఏర్పాటు చేసి వారికి భరోసా కల్పించడం అలాగే వృద్దుల సంఘాలు 60 సంవత్సారాలు పైబడిన మహిళలను సంఘం గా ఏర్పాటు చేయడం వారి స్తోమతకు తగ్గట్టు నెల నెల పొదుపులు జమ చేసుకునే విధముగా వారికి చైతన్యం చేయడం వీరి సంఘం సమావేశం లో తగిన ఆరోగ్య ఇతర సమస్యలు గుర్తించి వారికి తగిన సహాయం కల్పించవచ్చని గ్రామ సంఘాల ప్రతినిధులకు మరియు విఓఏలకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఎపియం దేవరాజ్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉషోదయ మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ దేవరాజ్, మండల ఐసిడిఎస్ సూపర్ వైజర్, మండల సమాఖ్య అధ్యక్షులు ఆమని, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి అన్విత, సిబ్బంది సిసి లు కృష్ణమోహన్, చిన్న మల్లయ్య, గంగరాజం, ప్రభాకర్, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మీనారాయణ, అకౌంటెంట్ సరితా, మండలంలోని అన్ని గ్రామ సంఘాల ప్రతినిధులు మరియు విఓఏ లు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేత షాద్‌నగర్, ఆగస్టు 14 (ప్రజా గొంతుక) షాద్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన పలు వివాహాలు, గృహప్రవేశ శుభకార్యాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మురళి యాదవ్, ఎమ్మె సత్యనారాయణ, కొందుర్గు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీదర్ రెడ్డి, కొందుర్గు మాజీ వైస్ ఎంపిపి రాజేశ్ పటేల్, జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, %ఫారూజూ% వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కట్న రవీందర్, మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, బీఎస్ సుధీర్, డైరెక్టర్ జగదీశ్వర్ గౌడ్, మాజీ సర్పంచులు రెడ్డి నర్సింలు, గోపాల్ నాయక్, గౌస్, మాజీ ఎంపిటిసి మానయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే నాయకులు దర్గా రంచెంద్రయ్య, ప్రతాప్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నర్సాపగూడ మాజీ సర్పంచ్ గోవింద్, అశోక్, ఉప సర్పంచ్ శేఖర్, నర్సింలు గౌడ్, కృష్ణయ్య, శివకుమార్ గౌడ్, హారజీవన్, ప్రవీణ్, కోరే రాజు, శ్రీను, సలీం, గాంధీ నగర్ అభిలాష్, కడాలా శ్రీశైలం, రాజు గౌడ్, గణేష్ గౌడ్, శ్రవణ్ గౌడ్, దినేష్ సాగర్, శివ చారి, గుట్ట రాజు, అన్వారీ రాజు, గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీ వద్దిరాజు మున్నూరుకాపు

## ఆత్మగౌరవ ధర్నా సేన పోస్టర్స్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక /హైదరాబాద్ /ఆగస్టు/ 14 బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మున్నూరుకాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన పోస్టర్లను ఆవిష్కరించారు.గల్లీ నుంచి ఢిల్లీ వరకు మున్నూరుకాపులలో మరింత చైతన్యాన్ని పాదుగొల్పేందుకు గాను సేన ఆధ్వర్యాన ఈనెల 18వతేదీ నుంచి వచ్చే నెల 6వతేదీ వరకు పాదయాత్ర చేపట్టనున్నారు.ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఎంపీ రవిచంద్ర సేన కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ తదితర ప్రముఖులతో కలిసి గురువారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు.సేన ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ కాటన్ మిల్లు సమీపాన ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఈనెల 18వతేదీ ఉదయం 9:30 గంటలకు పాదయాత్ర మొదలై సెప్టెంబర్ 6న హన్మకొండలో ముగుస్తుందని సేన కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ తెలిపారు.సుమారు 20 రోజుల పాటు జరిగే ఈ పాదయాత్ర మహబూబ్ నగర్, నల్లగొండ,ఖమ్మం,వరంగల్ ఉమ్మడి జిల్లాలలో కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా జరుగనున్న జనగణన,కులగణన సందర్భంగా మున్నూరుకాపులందరూ తప్పనిసరిగా కులాన్ని నమోదు చేయించుకోవలసిందిగా, న్యాయమైన హక్కుల సాధనకు ఉద్యమించాల్సిందిగా ఆయన కోరారు.పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో సేన కో-కన్వీనర్స్ బత్తుల రాములు,రామిని ప్రదీప్,అమరం శ్యామ్, బత్తుల శ్రీనివాస్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# అప్ప జంక్షన్ మన్నెగూడ బీజాపూర్ జాతీయ రహదారి పనులపై ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 14(ప్రజా గొంతుక) అప్ప జంక్షన్%-%మన్నెగూడ బీజాపూర్ జాతీయ రహదారి పనుల పురోగతిని ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమీక్షించారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో జాతీయ రహదారి ప్రాజెక్టు అధికారి నాగేశ్వరరావుతో సమావేశమై, జరుగుతున్న పనుల ప్రగతి, నాణ్యత ప్రమాణాలు, సమయపాలనపై సమీక్షించారు. రహదారి ఇరువైపులా ఉన్న మర్రి చెట్ల సమస్యపై హరిత న్యాయస్థానంలో ఉన్న కేసు విషయమై కూడా చర్చించారు.పనులు వేగంగా కొనసాగించి నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్తో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.







# విద్యార్థులకు కార్డులు, టైబెల్టులు పంపిణీ

దత్తాయపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రామ యువకుల సత్కార్యంకేశంపేట, ఆగస్టు 14 (మన సాక్షి గొంతుక) కేశంపేట మండలం దత్తాయపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 25 మంది విద్యార్థులకు ఫోటో గుర్తింపు కార్డులు, టైబెల్టులు, షూస్‌ను గ్రామ యువకులు మామిడిపల్లి భాస్కర్, కానుగుల రవి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రశేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం పాల్గొన్నారు. దాతలను కేశంపేట మండల విద్యాశాఖ తరఫున సన్మానించారు.దాతల స్ఫూర్తిదాయక సేవలను ప్రశంసిస్తూ ఎంఈఓ, ఇలాంటి ప్రోత్సాహక చర్యల వల్ల ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. మీలాంటి వారి వల్ల మరింత మంది ముందుకు వచ్చి ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు శివ, శ్రీశైలం, శ్రీ వేణులు, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, అంగన్వాడి సిబ్బంది జ్యోతి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు సత్తయ్య, వెంకటేష్ కుమార్, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.





RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 15 ఆగస్టు 2025

# బిఎస్పి మండల అధ్యక్షులుగా కొండా ప్రమోద్

**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**



బహుజన్ సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడిగా రేగుబల్లి గ్రామానికి చెందిన కొండా ప్రమోద్ ను ఆ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ గుర్రాల దుర్గాభవాని నియమించారు. ఈ నియామక పత్రాన్ని భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ బుధవారం కొండా ప్రమోద్ కు అందజేశారు. ఈ సందర్భంగా కొండ ప్రమోద్ మాట్లాడుతూ మహనీయుల బాటలో నడుస్తూ దుమ్ముగూడెం మండలంలో బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ బహుజనుల రాజ్యాధికారానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తారని తెలిపారు. అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతను ఇచ్చినందుకుగాను భద్రాచలం నియోజకవర్గం, దుమ్ముగూడెం మండల నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజశారు. అగ్రవర్ణ ఆదిపత్య కులాల వారికి రాజ్యాధికారం తీసుకురావడానికి వారిని రక్షించుకోవడానికి అనేక పార్టీలు పుట్టాయని అందులో భాగంగానే కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ఉన్నాయని అన్నారు అగ్రవర్ణ ఆదిపత్య కులాలను గద్దెనెక్కించడం కోసం బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలను కులం పేరుతో మతం పేరుతో ప్రాంతం పేరుతో సంక్షేమ పథకాల పేరుతో మాయ చేసి మభ్యపెడుతూ వేల ఎన్నో ఏళ్లుగా ఓట్లు దండుకుంటున్నారని తెలిపారు కులతత్వ పార్టీల కుట్రల నుండి బహుజన ప్రజలను విముక్తి చేయడానికి బహుజనులను రాజ్యాధికారనికి తీసుకురావడానికి సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి పుట్టినటువంటి పార్టీని బీఎస్పీ అని అన్నారు సర్వజన సుఖాయ సర్వజనహితాయ అనే నినాదంతో ఎవరెంతో అన్నింటిలో వారికి అంత వాటా దక్కాలని గొప్ప లక్ష్యం తోటి బిఎస్పి పని చేస్తుందని మనిషిని మనిషిగా చూసే వ్యవస్థ ని అంగీకరించే ఎవరికైనా బిఎస్పి అనుకూలమేనని ఒక మనిషినీ మరొక మనిషి అసహ్యించుకునే దోచుకునే అవమానించే దోపిడీకి పాల్పడే సమాజం కోరుకునే వ్యక్తులకు శక్తులకు పార్టీలకు బిఎస్పి వ్యతిరేకమని తెలిపారు భారత రాజ్యాంగం సంపూర్ణంగా అమలు జరిగినప్పుడే బహుజనల బ్రతుకుల్లో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు జరిపే ఆలోచన లేదని ఈ విషయాన్ని బహుజనులు ఇప్పటికైనా గుర్తించాలని అన్నారు బీఎస్పీ మాత్రమే భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు జరిపే చిత్తశుద్ధితోటి పనిచేస్తుందని అన్నారు ఈ ప్రాంతంలోని బహుజనులు అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలు ఐక్యంగా రానున్న ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓట్లు వేసి బిఎస్పీకే అధికారం ఇవ్వాలని తద్వారా మన సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన

79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు, అభివృద్ధి కార్యక్రమాలు కల్వకుర్తి, ఆగస్టు 14 (ప్రజా గొంతుక) ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్-సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రేపు (ఆగస్టు 15) కల్వకుర్తి నియోజకవర్గంలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు.???? స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆమనగల్, వెల్దండ, కల్వకుర్తి మండలాల ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాలలో జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.?? ఉదయం 10 గంటలకు కల్వకుర్తి మండలం, తర్నికల్ తండాలో తన సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించనున్నారు.?? మధ్యాహ్నం 12.30 గంటలకు కల్వకుర్తి పట్టణం, గాంధీనగర్ మైసమ్మ దేవత ఆలయంలో 11వ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలలో పాల్గొననున్నారు.ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ హాజరుకావాలని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం కోరింది.

# భారీ వర్షాలకు అలుగు పోస్తున్న పేరూరు వాగు





(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:14నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలంలోని పేరూరు గ్రామంలో రెండు రోజులనుండి కురుస్తున్న వర్షాలతో పేరూరు గ్రామంలో వాగు పొంగి అలుగు పోస్తున్న దృశ్యం

# 42% రిజర్వేషన్ అమలు చేయాల్సిందే...



కేంద్ర ప్రభుత్వ అగ్రవర్ణ పాలకులపై బిసి తిరుగుబాటు తప్పదు? బహుజన రాజ్య సమితి డిమాండ్.. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజా గొంతుక ): తెలంగాణరాష్ట్రంలో 42% బిసి రిజర్వేషన్ ను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినేన్స్ తెచ్చినప్పటికీ, పూర్తిగా చట్టరూపం దాల్చడానికి వెంటనే చర్యలు చేపట్టాలని నేడు బహుజన రాజ్యసమితి సభ్యులు సభ్యులు కేంద్రప్రభుత్వం మీద తీవ్రమైన ఒత్తిడి తీసుకొని రావలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.దేశంలో బీసీలకు జనాభాకు తగ్గట్లు రిజర్వేషన్ లేకపోవడం, ఉన్న రిజర్వేషన్లు కూడా ప్రైవేట్ రంగం ఎక్కువగా పెరగడం వల్ల సరిగా అమలు కాకపోవడం జరిగింది. అందుకే దేశంలోని అన్ని రాష్ట్రాలలో వారి భాగస్వామ్యం బాగా తగ్గిపోయింది. అన్నిరంగాలలోబీసీలభాగస్వామ్యం తగ్గిపోవడం వల్ల,అగ్రవర్ణ పెట్టుబడిదారుల, పాలకుల ఆధిపత్యం, ఆర్థిక దోపిడి పెరగడం వల్ల రాజ్యాంగం సరిగా అమలు కావడం లేదు. ప్రజాస్వామిక బద్ధంగా, అందరితో పాటు వారికి దక్కాల్సిన అవకాశాలు దక్కకుండా పోతున్నాయి. అదికాక బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విలువల కంటే ఎక్కువగా ఆధిపత్య పెట్టుబడిదా రులకు, బడా వ్యాపారులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రాజ్యాంగమే ప్రమాదంలోకి నెట్టివేయబడుతున్నది. ఆధిపత్య వర్గాల ప్రైవేట్ రంగం ప్రభుత్వాలనే శాషించే దశకు చేరుకొంటు న్నది.కనుక కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా నిర్లక్ష్యం చేయకుండా 42 శాతం రిజర్వేషన్ లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చి,రాష్ట్రాలకు రిజర్వేషన్ లు పెంచుకొనే అవకాశాలను పూర్తిగా కల్పించాలి.అగ్రవర్ణ కేంద్రప్రభుత్వ మంత్రివర్గం, మరియు పాలకులు ఇలాగే ఆలస్యం చేస్తే, బీసీలు పార్లమెంటు ముట్టడి చేపట్టడం తప్ప గత్యంతరం లేదు. వాస్తవానికి బిసి కులాల జనాభాను అనుసరించి 60% రిజర్వేషన్ లను కేటాయించాలి. కానీ కనీసం 42% అయినా ఇప్పటికీ వెంటనే అమోదించాలని కోరుతున్నాము. బిసిలు కూడా దేశవ్యాప్తంగా రాజ్యాంగభద్ధ న్యాయమైన వాటాల కొరకై ఉద్యమాలను తీవ్రతరం చేయాలి.బహుజనుల అవకాశాలను,భాగస్వామ్యాన్ని కేంద్ర ప్రభుత్వం పదే, పదే నిరకారిస్తుండటం వల్ల, ఆధిపత్య వర్గాల ప్రైవేట్ రంగం పెరగడం వల్ల, ఎన్నికల నిర్వహణ లో ఎన్నో లోపాల వల్ల రాజ్యాంగమునకు తూట్లు పడుతున్నాయి.దేశంలో బీసీ లకు విపి సింగ్ ప్రభుత్వం ద్వారా 1991 నుండి బిసి రిజర్వేషన్ లను అమలు చేయడం అనేదే చాలా ఆలస్యం. 1950 నుండి రాజ్యాంగం అమలు చేయబడినప్పటికీ,అప్పటికే బిసి లు చాలా అవకాశాలు కోల్పోయారు.కానీ ఆ 25% రిజర్వేషన్ లు కూడా సరిగా అమలు కాలేదు.కనుక సామజిక, ఆర్థిక సమస్యలు తీవ్రం కాకముందే, 42% శాతం రిజర్వేషన్ లను అయినా త్వరగా అమలులోకి తేవాలి. ఈ కార్యక్రమం లో బహుజన రాజ్య సమితి అధ్యక్షుడు వాల్మీకి, ప్రధాన కార్యదర్శి కె.వినోద్ కుమార్, కోశాధికారి కోళ్ల హుస్సేన్, కమిటీ నాయకులు డాక్టర్ ప్రేమ్ కుమార్,లెక్చరర్ రవి కుమార్,, డాక్యూమెంట్ శివ, సాధత్ లు పాల్గొన్నారు.

# కల్లూరి వీరభద్రానికి సంతాపం తెలియజేసిన మాజీ ఎంపీ



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మంగువాయి బాడవ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు కల్లూరి వీరభద్రం చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు మాజీ ఎంపీ మిడియం బాబురావు. బుధవారం మంగువాయి బాడువా గ్రామంలో సిపిఎం దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన కల్లూరి వీరభద్రం సంతాప సభలో ఆయన మాట్లాడుతూ కల్లూరి వీరభద్రం మరణం మా పార్టీకి, ప్రజా ఉద్యమాలకు మరీ ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని అన్నారు. కల్లూరు వీరభద్రం చిన్నప్పటినుంచి పార్టీ సభ్యుడిగా చురుకుగా పనిచేస్తూ పార్టీ శాఖ కార్యదర్శిగా మండల కమిటీ సభ్యుడిగా ఎదిగారని అని ఆయన కొనియాడారు. ఈ ప్రాంతంలో పార్టీ పట్టిష్టపరచడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్, మర్మ%శీ% చంద్రయ్య, యలమంచి శ్రీనుబాబు, సరియం కోటేశ్వరావు, యలమంచి వంశీకృష్ణ, కొరసా చిలకమ్మ,ఖాదర్ బాబు, కల్లూరి లక్ష్మయ్య, సిలవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన... పాండురంగారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 14రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో... కప్పటి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో....సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందుకూరు మండల అధికార ప్రథినిది ఎగ్గిడి క్రిష్ణ కురుమ 45 వ జన్మదినాన్ని పురస్కరించుకొని అందుగుల సత్యనారాయణ ఆద్వర్యంలో పెద్దమ్మ దేవాలయం ఏ ఎన్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో పుట్టిన రోజు వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సభావట్ గణేష్ నాయక్, ఉండెల్లి బాబూరావు,ఏకుల మహేందర్,నర్సింహ శాలివాహన,గోలాల్,యాదగిరి,శ్రీకాంత్,యాదయ్య,సాయులు కాంగ్రెస్ నాయకులుతో పాటు పార్టీలకు అతీతంగా ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాలకులు అధికారులు పట్టించుకోని స్వయంభూ వరసిద్ధి వినాయక దేవస్థానం



ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామపంచాయతీ పరిధిలోని స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక దేవస్థానం గత చరిత్ర కొన్ని వందల సంవత్సరాల క్రితం విజయవాడ నేషనల్ హైవే పక్కనే స్వయంభూ వరసిద్ధి విఘ్నేశ్వరుడు గా వెలిశాడని పెద్దలు చెప్తున్నారు.ఇక్కడ వెలిసిన వరుసిద్ధి విఘ్నేశ్వరుడు ని కొంతమంది భక్తులతో అక్కడ స్వామివారి కి నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కానీ స్వయంభూ గా వెలసిన విగ్నేశ్వరుడు కి నిత్య పూజలు జరపడానికి అనేక కష్టాలతో వెలదీస్తున్నటువంటి పరిస్థితి. ఈ దేవాలయాని పట్టించుకునే నాదుడే కరువైనాడు.చుట్టుముట్టు పది ఊర్లకు కేద్ర బిందువుగా కొలువైన దేవాలయం వరసిద్ధి వినాయక దేవస్థానం. కోరిన కోరికలు తీర్చే వరసిద్ధి వినాయక దేవస్థానం ఈ దేవాలయ అభివ్రుద్ది కొరకు దాతలు భక్తులు ముందుకు వచ్చి వెలుగులోకి తేవాలని భక్తులు కోరుతున్నారు.రాబోవు కాలంలో వరసిద్ధి విఘ్నేశ్వరుడు గా ప్రసిద్ధి చెంది గొప్ప దేవాలయంగా విరాజిల్లుతుందని పండితులు చెపుతున్నారు.ఇక్కడ స్వామివారికి ప్రతి నిత్యం నిత్యపూజలు అభిషేకాలు హెూమాలు చేయాలని విటన్నింటికి ఖర్చుతో కూడుకున్న కార్యక్రమం కాబట్టి దాతలు ముందుకు వచ్చి దేవాలయ కార్యక్రమాలకు సహకరించాలని భక్తులు విజ్ఞప్తి చేశారు.

# డాగ్ స్క్వాడ్ సిబ్బందితో తనిఖీ




ప్రజాగొంతుక (పాపన్నపేట ,ఆగస్ట్ 14)ఆగస్టు 15 శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా ముందు రోజు గురువారం పాపన్నపేటలో పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. శాంతిభద్రత పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పలు దుకాణాలలో డాగ్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,సిబ్బంది ఉన్నారు .



# బచ్చన్నపేటలో హార్ ఘర్ తిరంగా యాత్ర



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం 79వ స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకొని భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న హార్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని బచ్చన్నపేట మండలం లో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమన్నీ ఉద్దేశిస్తూ దేశ ప్రజలకు ముందుగా స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మనకు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలుగా అందరం సామూహికంగా వేడుకలను బడిలో లేదా ప్రభుత్వ సంస్థలలో జరుపుకున్నాము కాని మన దేశ ప్రధాని నరేంద్ర మోది 2022 సంవత్సరాల నుండి ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేసే విధంగా మరియు ప్రతి పౌరుడికి మరింత బాధ్యతను అలాగే మన జాతి ఐయిక్యతను చాటే విధంగా ఈ హర్ గర్ తిరంగా అనే కార్యక్రమాన్ని పిలుపునివ్వడం చాలా హర్షణీయం అని పేర్కొన్నారు.అలాగే మన దేశంలో ఉన్న ప్రతీ ఒక్కరూ తన మతాన్ని, కులాన్నీ మరిచి స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషం అని తెలిపారు..ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గద్ద రాజు ఉపాధ్యక్షులు చక్రపాణి, రమేష్, మండల యువమోర్చ ఉప అధ్యక్షులు గణేష్, మరియు మండల నాయకులు శ్రీకాంత్, రాంబాబు, చంద్రం, కేసయ్య, భాస్కర్,రాజు.కరుణాకర్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అతి చిన్న పెన్సిల్ గ్రాఫైట్ పైభారత జాతీయ జెండా చెక్కిన ఆడెపు రజినీకాంత్




ప్రజా గొంతుక పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ప్రభుత్వ చిత్రకళా ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పెన్సిల్ గ్రాఫైట్ పై 4 మిల్లీమీటర్ల ఎత్తు 2 మిల్లీమీటర్ల వెడల్పు ఉన్న భారత జాతీయ జెండాను సుమారు గంట పాటు శ్రమించి తయారు చేశారు. అదేవిధంగా చాక్ పీస్ పై కూడా 7 మిల్లీమీటర్ల ఎత్తు 5%ఎ% వెడల్పు ఉన్నటువంటి భారతీయ జాతీయ జెండాను సుమారు గంట పది నిమిషాల పాటు చెక్కి త్రివర్ణ రంగులు అద్దారు. చాక్ పీసులపై హ్యాపీ ఇండిపెండెన్స్ డే ఆంగ్ల అక్షరాలను 6 మిల్లీమీటర్ల ఎత్తు 5 మిల్లీమీటర్ల వెడల్పుతో సుమారు 45 నిమిషాల పాటు స్తంభించి గుండు పిన్ను సహాయంతో చెక్కి భారత ప్రజలకు తన సూక్ష్మకళ ద్వారా 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రజనీకాంత్ ఇంతకుముందు చాక్ పీస్ పై భారత జాతీయ గీతం జనగణమన 278 అక్షరాలను, జాతీయ గేయం వందేమాతరం 284 ఆంగ్ల అక్షరాలను చాక్ పీస్ మరియు బియ్యపు గింజల పై రాశారు. అదేవిధంగా 1.5 సెంటీమీటర్ ఎత్తు ఉన్న చాక్ పీస్ లపై 78 భారత జాతీయ జెండాలను తయారు చేశాడు. అదేవిధంగా ఒకే చాక్ పీసు పై రెండు మిల్లీమీటర్ల ఎత్తులో 78 త్రివర్ణ పథకాలను చెక్కారు. ఇతని ప్రతిభ చూసి గుగులవారు గూగుల్ వికీపీడియాలో రజనీకాంత్ పూర్తి సమాచారం పొందుపరిచారు. ఈ పెన్సిల్ గ్రాఫైట్ జాతీయ జెండాను ప్రపంచంలోని వివిధ బుక్ ఆఫ్ రికార్డులకు ప్రతిపాదనలు పంపినట్లు రజనీకాంత్ తెలిపారు.

# సర్వాయి పాపన్న జయంతి వేడుకలు అన్ని గ్రామాల్లో నిర్వహించాలి...జాగిరి అంజి గౌడ్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంతొలి బహుజన యుద్ధవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు గ్రామ గ్రామాన సబ్బండవర్గాల మధ్య నిర్వహించుకోవాలని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ పిలుపునివ్వడం జరిగింది. శివాజీకి సమకాలినుడుగా ఓ సామాన్య గీతాకార్మిక కుటుంబంలో సర్వాయమ్మ, దర్మన్న గౌడ్ దంపతులకు జనగామ జిల్లా కిలాశాపూర్లో జన్మించాడు సర్వాయి పాపన్న . తండ్రి చిన్ననాడే చనిపోతే తల్లి చాటున పెరిగాడు పాపన్న. తల్లి కోరిక మేరకు కులవృత్తిని చేపట్టి కాలి సమయాల్లో సమాజంలోని ఆర్థిక అసమానత అణచివేతను చూసి కలత చెంది పెట్టాందార్లపై పోరాటాన్ని ప్రకటించాడు.పన్ను వసూళ్లకు వచ్చిన మొగలాయి సైన్యం గౌడ కులస్తుల దగ్గర కళ్ళు తాగి పైసలు ఇవ్వకుండా పైసలు అడిగిన గీతా కార్మికునిపై దాడి చేసిన మొగలు సైన్యంపై తన గీత కత్తితో విరుచుకు పడ్డాడు మొగలాయి సైన్యం వసూలు చేసిన సిస్తును పేదలకు పంచాడు ఈ విధంగా అక్రమంగా వసూలు చేసిన మొగలాయి సైన్యం పై ఎప్పటికప్పుడు తన సహచర మిత్రులతో కలసి దాడి చేస్తూ ఆ సొమ్మును నిరు పేదలకు పంచడం తో ఆనతి కాలంలోనే పాపన్న అణగారిన వర్గాలకు పెద్ద దిక్కయ్యాడు.అలా మొదలైన జైత్ర యాత్ర ఒక్కో రాజ్యం పై దండెత్తే యుద్ధ నైపుణ్యాన్ని నేర్పించాయి పాపన్న గౌడ్ కు ,ఆ విధంగా 370 ఏండ్ల క్రితం నిమ్న కులాల,జాతుల కోసం ,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసి మొగలాయి రాజులకు కంటిమీద కునుకులేకుండా చేసి సామాన్య ప్రజలకు ఆర్థిక సమానత్వం అంటూ బడుగుల రాజ్యాన్ని నిర్మించి 12 మంది స్నేహితులతో చిన్న సమూహాన్ని కూడగట్టి 12000 మంది గెరిల్లా సైన్యాన్ని తయారు చేసి భూస్వాములు పెత్తందార్ల అరాచకాన్ని అణచివేతను ఎదిరించిన దీశాలి సర్వాయి పాపన్న గౌడ్. తను హుస్నాబాద్ లో నిర్మించిన రేణుకా ఎల్లమ్మ అలయం ఇప్పటికీ చెక్కు చెదర కుండా పూజలందుకుంటుంది.అనేక చెరువులను కాలువలను తవ్వించి వ్యవసాయానికి నిరందించాడు.జనగామ,సర్వాయిపేట ,కొమ్ముగుట్ట లాంటి ప్రదేశాల్లో ఉన్న పాపన్న కోటలు,తన ఆయుధ కర్మాగారాలు తన యుద్ధ ప్రశసత్యాన్ని తెలియజేస్తాయి. పాపన్న విజయ దుందుభిని చూసి గడగడ లా మోగులాయి సైన్యం రహస్య సమావేశంలో నిరాయుధుడుగా ఉన్న సమయంలో కుట్ర పూరితమైన దాడి చేస్తే శత్రువు చేతిలో మరణించడం ఇష్టంలేని పాపన్న తన భాకుతో తానే పొడిచి చంపుకున్న యోధుడు పాపన్న.అణచివేయబడ్డ ఈ బహుజన యోధుని చరిత్ర ప్రపంచానికి తెలియడానికి దాదాపుగా 3 శతాబ్దాలు పట్టింది. లండన్ మ్యూజియంలో దొరికిన పాపన్న పోటో ఆధారంగా చరిత్రకారుల పరిశోధనల్లో బయటపడ్డ వీరగాథ పాపన్న చరిత్ర. పాపన్న చరిత్ర ప్రపంచానికి తెలిస్తే బహుజనులు రాజ్యాధికారం వైపు వెళ్తారని పాపన్న చరిత్రని మట్టిలో పూడ్చాలని అగ్రవర్ణ భావజాలం ప్రయత్నిస్తే అరచేతి తో సూర్యుణ్ణి ఆపలేరు అంటూ మన ముందు సాక్షాత్కరించింది పాపన్న చరిత్ర. అతి సామాన్య కుటుంబంలో జన్మించి 22 రాజ్యాలను జయించి గోల్కొండ కోటను రాజధానిగా చేసుకొని ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జయంతి వేడుకలు గ్రామ గ్రామాన నిర్వహించి ఆ మహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.



# అధికారులతో కలిసి మియాపూర్ లో పర్యటించిన కార్పొరేటర్

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 14 (ప్రజాగొంతుక) : భారీ వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయాలు ఏర్పడిన ప్రాంతాల్లో గురువారం టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ అలీ ఫరూఖీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీఈ.కామేష్, ఎస్ సి.రవికుమార్, డీఈ జనప్రియ, ఏడీ.హరికృష్ణ లతో కలిసి మియాపూర్ లో పర్యటించారు. అధికారులు, సిబ్బందితో విద్యుత్ సరఫరాను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లోని పలు కాలనీలలో విద్యుత్ సరఫరా, కొత్త లైన్ ల ఏర్పాటు, కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్స్ ల సంఖ్యను పెంచాలని సీఎండీ ముషరఫ్ అలీని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఏడుపాయల ప్రాంతం పరిశీలన: ఆర్డీవో రమాదేవి

ప్రజాగొంతుక (పాపన్నపేట, ఆగస్టు 14 )మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయ పరిసర ప్రాంతాలను మెదక్ ఆర్డీవో రమాదేవి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింగూరు ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయడంతో ఆ నీరు వనదుర్గమ్మ ఆలయం ముందు నుండి ప్రవహిస్తుంది. ఈసందర్భంగా ఆర్డీవో రమాదేవి స్థానిక తహసిల్దార్ సతీష్ కుమార్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,పోలీస్ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాలను పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు .



# ఘనంగా ఏసిపి గజ్జి కృష్ణ జన్మదిన వేడుకలు...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలంలోని బయమ్మపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ పుట్టినరోజు సందర్భంగా టాపసులు పేల్చి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా యాదవ్ సంగం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్ మాట్లాడుతూ ఏసీపీ కృష్ణ యాదవ్ ఎంతో మృధుస్వభావి మంచి మనసున్న మహారాజు తను ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఇంకా ఉన్నత పదవులు ఆవరోదించాలని తనకు శ్రీ భ్రమరాంబకు మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవసంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్, మాజీ సర్పంచ్ తెలుసురి కొమురయ్య యాదవ్, నాయకులు గాలి రాజు యాదవ్, మద్దూరి కుమార్ యాదవ్, బండారి శ్రీను యాదవ్, రసాల అశోక్ యాదవ్, తోకల మహేందర్ యాదవ్, మద్దూరి గంగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చీకట్ల మొండయ్యకు ఘన సన్మానం



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా శ్రీ ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ గా నియమితులైన చీకట్ల ముండయ్యకు గురువారం ఓదెల గ్రామ పద్మశాలి సంఘం తరపున పద్మశాలి కుల బాంధవులు ఘనంగా సన్మానం చేశారు. దీనికోసం కృషిచేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు కి పద్మశాలి కుల బాంధవులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓదెల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం మరియు మెరుగు భీష్మాచారి క్యాతం వెంకటేశ్వర్లు రాజేంద్రప్రసాద్ శ్రీనివాస్ తాటికొండ రామచంద్రం క్యాతం సత్యనారాయణ మరియు పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కంద్రపు త్రినాధ్ రెడ్డి దుమ్ముగూడెం లో హర్ ఘర్ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో జెడ్ పి ఎస్ హెచ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల పోరాటాల గురించి, ఆపరేషన్ సింధూర గురించి విద్యార్థులకు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, మండల సెక్రెటరీ పలికల రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.